నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 11 ఆగస్టు 2023

చౌగోని లక్ష్మమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన చౌగోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ బీమానబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు మొర్సు శ్రీను, అంబటి శ్రీను ఉన్నారు.

కార్మికుల కడుపుకొడుతున్న మోడీ సర్కార్

దేవరకొండ : జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు నూనే రామస్వామి మాట్లాడుతూ కేంద్రాల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి పెట్టుబడిదారులకు అనుకూలంగా చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటు కరణ ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బిఎస్ఎన్ఎల్ బ్యాంకులో ప్రైవేటీకరణ చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నూనె వెంకటేశ్వర్లు, జూలూరి వెంకట్ రాములు, నీల వెంకటయ్య, ఆర్టీసీ మైనుద్దీన్, అలాముని మల్లయ్య, మాడుగుల సైదులు, వలబోతు నరసింహ, రామావత్ జవహర్, ఇద్దయ్య, దేవరాజ్, జెల్లా వీరయ్య, నరసింహ, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అమెరికా సైతం నేర్చుకునేలా అభివృద్ధి

- మానవీయ కోణంలో ముఖ్యమంత్రి పాలన
- అందరూ సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ తపన
- విద్యుత్ శాఖలో వేల మందిని రెగ్యులర్ చేశాం
- విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెయంబవళ్ళు కష్టపడి కాళేశ్వరం పూర్తి చేశారు. తెలంగాణతో పోటీపడే రాష్ట్రం దేశంలో లేదు. మరో 5 ఏండ్లలో తెలంగాణను చూసి అమెరికా సైతం నేర్చుకునేలా అభివృద్ధి జరుగుతుందని, సాధించిన తెలంగాణలో అందరూ సంతోషంగా ఉండాలన్నదే కేసిఆర్ తపన... గొప్ప మనసున్న నేత కేసీఆర్... అందుకే మానవీయ కోణంలో ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీవీకే రోడ్‌లో గల గుండె గోని మైసయ్య ఫంక్షన్ హాల్లో వీఆర్ఏలకు రీ అలాట్మెంట్ ఉత్తర్వులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో వేల మందిని క్రమబద్ధీకరించామని తెలిపారు. నేడు వీఆర్ఏ, జేపిఎస్‌లను గౌరవిస్తూ వారి ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరు ఏది కావాలన్నా అడిగిన దాని కంటే ఎక్కువే చేస్తున్నారని అన్నారు. ఏ మంచి పని చేసినా కొంత మంది దుర్మార్గులు చెడగొట్టే వాళ్ళు ఉన్నారని ఇది దౌర్భాగ్యకరమైన విషయం అన్నారు. మిషన్ భగీరథ పథకం చేపడితే కూడా కేసులు వేశారని, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు గోదావరి నుంచి నీళ్లు అందిస్తున్నాం. దేవరకొండ, మునుగోడు ప్రాంతాల్లో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన డిండి ప్రాజెక్టు పైన కూడా కేసులు వేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. దొంగ కేసులను పెట్టి అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి కేసులు వేస్తున్నారని, తెలంగాణను 60 ఏళ్ళ పాలించిన కాంగ్రెస్, బిజెపి లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని విమర్శించారు. ప్రజలను ఇబ్బంది పెట్టడమే కాంగ్రెస్ ఏకైక పని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ అవార్డులను తెలంగాణలోని పల్లెలు దక్కించుకుంటున్నాయని, గ్రామపంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేసి పల్లెలను అందంగా తీర్చిదిద్దుతున్నారని వాళ్లందరినీ శాశ్వత ఉద్యోగులుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రవీంద్ర కుమార్, భాస్కర్‌రావు, జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నరసింహరెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి, గ్రంథాలయసంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పైలేరియా నివారణకు మందుల పంపిణీ

నవతెలంగాణ-మునగాల

బోదకాలు నివారణ కోసం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం వైద్య ఆరోగ్య ఆధ్వర్యంలో మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునగాల వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ దోమకాటుతో ఈ వ్యాధి సోకుతుందని చెప్పారు.నివారణ కోసం ముందస్తుగా డీఈసీ మాత్రలు వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌వీ వినోద, ఎల్‌టీ కవిత, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలి

- సిస్టర్ బీకే.శివలీల

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు తమ మనస్సులో ఉన్న భయాలను తొలగించుకొని విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని విశాఖపట్నంకు చెందిన సిస్టర్ బి.కె శివలీల అన్నారు.బ్రహ్మకుమారిస్, ఇన్‌చార్జి బి.కె. హిమబిందు సిస్టర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రతిష్ఠా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జరిగిన యూత్-20 ప్రోగ్రాంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధానంగా విద్యార్థులు పరీక్షల సమయంలో డిప్రెషన్‌లోకి పోయి సమాధానాలు సరిగ్గా రాయక మానసిక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.అందుకే విద్యార్థులు మనస్సును ప్రశాంతంగా ఉంచుకుని చదువుపై దృష్టి పెట్టాలని ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ,బాలెంలకు చెందిన సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ కాలేజీ విద్యార్థులతో పాటు ప్రతిష్ఠ కాలేజీ ప్రిన్స్ పాల్ రాజకుమార్,వైఎస్.కుమార్, ప్రిన్సిపాల్ సమంతక, టీవీ.ప్రసాద్, టీకే.ప్రవీణ్, సీనియర్ అడ్వకేట్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ టెక్నాలజీతో ఖాతాదారులకు మెరుగైన సేవలు

- సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట

సుధా బ్యాంకులో మెరుగైన డిజిటల్ టెక్నాలజీ అందిపుచ్చుకుని ఖాతాదారులకు అవసరమైన అన్ని సేవలందిస్తున్నామని ఆ బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ తెలిపారు. గురువారం స్థానిక త్రివేణి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సుధ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 24 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.సుధాబ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్నట్టు చెప్పారు. తాను సమర్పించిన వార్షిక నివేదికలో బ్యాంకు పని విధానాన్ని సమీక్షించి వాటాదారులకు 15శాతం డివిడెండును ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.సుధాబ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ఈ సందర్భంగా వివిద తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం పొందారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకు లాభం గతేడాది కంటే 30శాతంపెరిగిందని తెలిపారు. బ్యాంకు నిరర్ధక ఆస్తులు జీరోగా ఉండడం బ్యాంకు మెరుగైన పనితీరుకు నిదర్శనంగా ఆయన పేర్కోన్నారు. బ్యాంకు వైస్‌చైర్మెన్ పోనుగోటి నిర్మల మాట్లాడుతూ మహిళలు కూడా బ్యాంకింగ్ కార్య కలాపాలలో చురుకుగా పాల్గొని రోజు వారి చిల్లర ఖర్చులకు ఫోన్ ద్వారా చెల్లించే సౌకర్యాలను పొందాలని కోరారు. బ్యాంకు డైరెక్టర్ ఏపూరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆస్తిపత్రాలు లింక్ డాక్యుమెంట్ తోపాటు ఇంటి పన్ను రశీదులు వగైరా ప్రతి సంవత్సరం విధిగా చెల్లించి, అన్ని పత్రాలు భద్రపరచిట్లయితే భవిష్యత్‌లో అవన్ని ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు అనంతుల ప్రభాకర్, కామ్రేకర్ శంకర్‌లాల్, మీలాసందీప్, కక్కిరేణి చంద్రశేఖర్, బానావత్ సుజాత, వాటాదారులు, ప్రముఖ నాయకులు పెద్దిరెడ్డి రాజా, అప్పం శ్రీనివాస్, అడ్వకేట్ దంతాల శ్రీనివాసునాయుడు, అనంతుల కృపాకర్, చామల అశోక్‌కుమార్, గుడిపాటి అంజయ్య, కోటగిరి రాధాకృష్ణ, కక్కిరేణి మోహన్,తోట శ్యాం ప్రసాద్, గెల్లి అంజన్ ప్రసాద్, గుండా రమేష్ , మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటి సంరక్షించాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 18వ వార్డులో కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్‌తో కలిసి ఆయన ఇంటింటికి మొక్కలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపుతో హరిత తెలంగాణ లక్ష్యంగా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఇంటింటికి మొక్కలు పంపిణీచేశామని తెలిపారు. మొక్కలను సంరక్షించుట అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు సమరశీల పోరాటాలు

- ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి
- ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్‌యాత్రకు ఘనస్వాగతం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులపై విద్యార్థులు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ విద్యారంగ రక్షణ-సంక్షేమ హాస్టళ్ళ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సైకిల్ యాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది.సైకిల్ యాత్రకు మండల కేంద్రంలో విద్యార్థుల స్వాగతం పలికారు.మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యారంగం అస్థవ్యస్థంగా మారిందని, కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు కాలమెళ్లదీస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.విద్యను కార్పొరేటీకరణ చేస్తూ అంగట్లో సరుకుగా మారుస్తున్నారని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్ళు సమస్యలకు నిలయాలుగా మారాయని విమర్శించారు.మన ఊరు- మన బడి ప్రచారానికే పరిమితమైంది తప్ప ఆచరణలో శూన్యమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం స్వీపర్లు లేక విద్యార్థులే ఊడ్చుకుంటూ మరుగుదొడ్లు శుభ్రం చేసుకుంటున్నారన్నారు.సమరభేరి సైకిల్ యాత్ర ఆరు రోజులుగా నాలుగు వందల కిలోమీటర్లు తిరుగుతూ వేలాదిమంది విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకుందామని,



అనేక సమస్యలు దృష్టికి వచ్చాయని వెంటనే సమస్యలను అధికారుల, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తామన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

అలరించిన కళాకారుల ఆటాపాట

సమరభేరి సైకిల్ యాత్ర ముగింపు సభలో నాయకులు గంటెపాక శివ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి కళాకారులు విద్యార్థుల సమస్యలపై పాడిన పాటలు అందర్నీ అలరించడంతో పాటు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు చప్పట్లు కొడుతూ కోరస్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రు అనీల్, వనం రాజు, మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్ష,కార్యదర్శులు మేకల జలంధర్, బండ్ల పవన్, నాయకులు లావుడ్య రాజు, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, బుగ్గ ఉదయ్, గంటెపాక శ్రీకృష్ణ, సురేష్, కంబాలపల్లి సాయి, పుట్టల ఉదయ్ కుమార్, బుగ్గ ఉదయ్, వెంకట్, ఆకాష్, జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీతోపాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 9,10 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నిర్మాణాలు చేస్తున్న డ్రయినేజీ, సీసీ రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎంతో కృషిచేస్తున్నానని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రయినేజీలు, రోడ్ల నిర్మాణాలు చేయిస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, తాడూరి శిరీషపరమేశ్, నాయకులు తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పస్తం గంగరాములు, ఎంఎస్.గౌడ్, ఉడుగు రమేశ్‌గౌడ్, పోలోజు శ్రీనివాస్‌చారి, శ్రీరాములు పాల్గొన్నారు.

విలక్షణ కవి రఘువీర్ ప్రతాప్



- ప్రముఖ సాహితీవేత్త పున్న అంజయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగు సాహిత్యంలో వైవిధ్యమైన ప్రక్రియల ద్వారా సామాజిక స్పృహతో కవిత్వం రాస్తున్న ఎన్వి రఘువీర్ ప్రతాప్ విలక్షణకవిగా గుర్తింపు పొందారని ప్రముఖ సాహితీవేత్త, సాహితి మేఖల సంస్థ అధ్యక్షులు పున్న అంజయ్య అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎంవీఎన్ భవన్లో రఘువీర్ ప్రతాప్ డాక్టర్ సి.నారాయణరెడ్డి స్మారక సాహిత్య పురస్కారం పొందిన సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రఘువీర్ ప్రతాప్ సాహిత్యంపై విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు రావలసిన అవసరం ఉందన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ లేఖానంద స్వామి మాట్లాడుతూ రఘువీర్ ప్రతాప్ కవిత్వంలో మానవతావాదం అంతర్లీనంగా ప్రవహిస్తుంది అన్నారు. టీఎన్జీవో అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రఘువీర్ ప్రతాప్ అటు వచన కవిత్వంలోను ఇటు గజల్ ప్రక్రియలోనూ గొప్ప కవిత్వాన్ని సృజించారని కొనియాడారు. సిలువేరు సాహితీ సేవా కళా పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షత వహించగా, కార్యక్రమ సమన్వయకర్తగా సిలువేరు లింగమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సాగర్ల సత్తయ్య, మోత్కూరి శ్రీనివాస్, బూర దేవదానం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు నరసింహ, శ్రీనివాస్, ఆసూరి మరింగంటి లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు రిటైర్మెంట్

సన్మానించిన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో సుదీర్ఘకాలం హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సయ్యదోద్దీన్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందిన సయ్యదొద్దీన్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించడం అనేది సంతోషకరమైన విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అర్ఐ నారాయణరాజు,ఆర్ఎస్సైలు సురేష్, అశోక్, అన్వర్, హెడ్ కానిస్టబుల్ శ్రీనివాస్,హోమ్‌గార్డు సభ్యులు లింగానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, జానిపాషా, హాజీపాషా, శ్రీకాంత్, శ్రీను, మంగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

108 అంబులెన్స్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ఎమర్జెన్సీ సేవలను తెలంగాణ ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తు అత్యవసర వైద్య సేవల కోసం సీఎం కేసీఆర్ కొత్తగా 466 వాహనాలను ప్రారంభించారు ఇందులో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గానికి కొత్తగా వచ్చిన 3 అంబులెన్స్‌లు, (108), 1 అమ్మఒడి వాహనాలను గురనువారం తిరుమలగిరి పట్టణంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, నాయకులు మహేశ్వరం సందీప్ నేత, చారి, తదితర నాయకులు అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) ఆందోళన

- 10న తహసీల్దార్, 21న జిల్లా కలెక్టరేట్
- ముందు మహాధర్నాను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల సమస్యలు, విద్య, వైద్యం, భూ సమస్యలు , రహదారులు మొదలగు సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్టి ఆగస్టు 14న తహసీల్దార్ కార్యాలయం ముందు, 21న కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు.గురువారం జిల్లాకేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు.ఏండ్ల తరబడి నత్త నడకన నడుస్తున్న బస్వాపురం ప్రాజెక్టు పనులు ఎప్పటికీ వరకు పూర్తి చేయగలరో స్పష్టమైన గడువు నిర్ణయించాలని డిమాండ్ చేశారు.గంధమల్ల రిజర్వాయర్ ద్వారా ఆలేరు ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని వాగ్దానం చేసి విస్మరించారన్నారు.ప్రాజెక్టు ఉన్నదా లేదా ప్రజలకు వివరించాలని, శ్రీశైలం స్వరంగ మార్గం ద్వారా నారాయణపురం మండలానికి నీరు అందిస్తామని వాగ్దానం చేసి దశాబ్దాలుగా గడుస్తున్న ఇంకా స్వరంగం తవ్వకం పని పూర్తి కాలేదన్నారు.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిపిఆర్ గందరగోళంగా ఉందని, చిన్ననీటి వనరులైన బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయని,ఎప్పటి వరకు పూర్తవుతుందో ఎమ్మెల్యేలకు అంచనా లేదన్నారు.మూసీ జల కాలుష్యంతో జిల్లా ప్రజలు అల్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.గంగానది ప్రక్షాళనకు రూ.20వేల కోట్లు ఖర్చుపెట్టి మూసి ప్రక్షాళనకు నిధులు ఎందుకివ్వరని కేంద్రాన్ని ప్రశ్నించారు. మూసీ జల కాలుష్యం విముక్తి కోసం బస్వాపురం ప్రధాన కాలువకు మోసి ప్రాంత కాలువలు చెరువులను లింకు చేసి గోదావరి జలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలో భూ సమస్యలు అనేకం ఉన్నాయని గతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి సర్టిఫికెట్లు ఉన్న స్థలాలు చూపించడం లేదన్నారు. చౌటుప్పల్ మండలం మల్కాపురం కాందిశికుల భూములు అధికార పార్టీ నాయకులు కాజేస్తున్నారని ప్రచారం జరుగుతున్న అధికార పార్టీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు కాందిశికుల భూమిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి అధ్వానస్థితిలో ఉన్నా ప్రభుత్వ స్పందించడం లేదని ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు లేవని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు.జిల్లా కేంద్రంలో పీజీ, డిగ్రీ కళాశాలలో చౌటుప్పల్ డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు ప్రభుత్వ స్పందించాలని కోరారు.ఈ మధ్య కురిసిన వర్షాలకు జిల్లాలో అనేక కల్వర్టులు,బ్రిడ్జిలపై ప్రయాణం ప్రమాదకరంగా ఉన్న తాత్కాలిక చర్యలు మాత్రమే చేపడుతున్నారని, హై లెవెల్ బ్రిడ్జి చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా 15 ప్రధాన డిమాండ్లతో ఈ నెల 14 తహసీల్దార్,మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం, 21న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

భగీరథ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-హాలియా

మిషన్ భగీరథ కార్మికులు 25 వేల మంది ఉన్నారని వీరందరికీ తక్షణమే కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మెగా మణికంఠ రాఘవ కన్స్ట్రక్షన్స్ యాజమాన్యాలను డిమాండ్ చేశారు. గురువారం హాలియాలో నిర్వహించిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ తాగునీరు అందిస్తూ వారు మాత్రం చాలీచాలని జీతాలతో పస్తులతో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే 15 రోజులుగా సమ్మె చేస్తున్నారని, చర్చలకు జాయింట్ చర్చలకు యాజమాన్యాలు ముందుకు రావాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మె చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్మికులందరికీ పిఎఫ్,



ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, బైకు పెట్రోల్ కదనంగా 3000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నాగార్జున్ సాగర్ నియోజకవర్గ మిషన్ భగీరథ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, గుర్రం వెంకటేశ్వర్లు, శ్రావణ్, యాదగిరి, జానీ, పరమేశు, రాజేందర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలని, అర్హులైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఎమ్మార్వో ఆఫీస్‌లో సీనియర్ సహాయకులు సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును నెల రోజులకు పెంచాలన్నారు. సొంత ఇంటి జాగా ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలకు గృహలక్ష్మి పథకం కోసం ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించిందని, గ్రామీణ ప్రాంతంలో మీ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం సాంకేతిక కారణాలతో పనిచేయకపోవడం వల్ల ఈ గడువు సరిపోదని పేర్కొన్నారు. ఫలితంగా కొంతమంది అరువులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు గడువును మరో నెల రోజుల వరకు పొడిగించాలని ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు భీమగాని గణేష్, పోకల శశిధర్, మైల సైదులు, జానయ్య, దశరథ, సైదులు, బిక్షం, నూర్ మొహమ్మద్, కోటిరెడ్డి, నాగరాజు, కల్పన, సైదమ్మ, సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నా మట్టి నా దేశం వారోత్సవాలు

నవతెలంగాణ-దేవరకొండ

నా మట్టి నా దేశం వారోత్సవాలలో భాగంగా గురువారం ఆజాద్ కా అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా నా మట్టి నాదేశం వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు దొంతినేని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంట మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీను నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామంలో పవిత్రమైన మట్టిని సేకరించి, అమృత్ వాటికను నిర్మించి అందులో మొక్కను నాటి భారత దేశ సంప్రదాయ సమైక్యతను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కళాశాల అధ్యాపకులు శ్రీదేవి ,నవత, అమీనా పర్వీన్, పార్థసారథి ,నాజర్ హుస్సేన్ ,నరసింహ, మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



నేటి నుండి స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్యామల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన తెగకు చెందిన బాలికలు మాత్రమే అప్లై చేసుకోవాలని కోరారు. బిఏ, బీకాం (కంప్యూటర్), బీకాం (సి ఎ), ఫిజికల్ సైన్సెస్, మరియు లైఫ్ సైన్సెస్ లో అప్లై చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పాట్ అడ్మిషన్‌కు వచ్చేవారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని కోరారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు మేలు

•ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



బీఆర్ఎస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు, పలు వార్డుల నుండి ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య నేత, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 200 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో మన్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటొరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ జడల ఆది మల్లయ్య , వైస్ ఛైర్మెన్ కూరెళ్ల లింగస్వామి , సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్ట చంద్ర కాంత్, జగిని బిక్షంరెడ్డి, చిత్రగంటిప్రవీణ్, ఆవుల ఆనంద్, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడిరాజు జాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'ఇన్‌చార్జి వార్డెన్లతో ఇబ్బందులు'

నవతెలంగాణ -పెద్దవూర



ఇన్‌చార్జి వార్డెన్లతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున అన్నారు. గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పెద్దవూర మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌లో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలిసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్లో ఉండే విద్యార్థులను పట్టించుకునే వారే లేరన్నారు. హాస్టల్స్‌కి ఇంచార్జి వార్డెన్ నియమించడం వలన వాళ్ళు వారానికి ఒకసారి రెండుసార్లు మాత్రమే వచ్చి వెళుతున్నందువల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు దూరేపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి ఎంపీడీవో ఆఫీసుకు ఆవరణంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జేఏసీ నాయకులు చర్చలు జరిగాయి. జీపీ కార్మికుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి మూడు రోజులలో పరిష్కారం చేస్తామని సమ్మెను విరమించాలని మంత్రి కోరడంతో సమ్మెను తాత్కాలికంగా విరమణ చేసినట్టు తెలిపారు. సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం చేయకపోతే మళ్లీ సమ్మె చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, యాదయ్య శ్రీనివాసాచారి, పీరయ్య, వెంకన్న, బిక్షం, పి. సైదులు, నాగరాజు, ఖలీల్, వెంకటమ్మ, హుస్సేన్, రేణుకా, ప్రమీల, బుజ్జమ్మ, మర్తమ్మ, వజ్రమ్మ, సైదమ్మ, కల్పన, పర్షరాములు, నర్సింహ, లింగయ్య, అంజయ్య, సామేలు, రాములు, లాలు, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నకిరేకల్ పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు తీరుతాయని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటేపాక సతీష్, చనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, దైద సురేష్, జావిద్, వంటెపాక నక్షత్, పట్టేటి వెంకటేష్, చనగోని నాగరాజు, వంటెపాక ప్రసాద్, శేఖర్, సాయి, శ్రవణ్, గిరి, ముషం రమేష్, జానీ, నల్గొండ మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

మనీషాకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని అమ్మనుబోలు గ్రామానికి చెందిన మిడిదొడ్డి మనీషా సివిల్ ఎస్సైగా నియామకమైన సందర్భంగా గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వీట్ తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపూ బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి రాధరపు రమేష్, కమిటీ సభ్యులు రాధారపు అంజయ్య, మాసంపల్లి యాదయ్య, పోతుగంటి యాదయ్య, చర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

'అది మా భూమే'

నవతెలంగాణ-దామరచర్ల

825 సర్వే నెంబర్‌లో దామరచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న భూమి తమ సొంతమని, దామరచర్లకు చెందిన పలువురు సన్న చిన్నకారు రైతులు తెలిపారు. దామరచర్ల గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. జనపాటి నాగయ్య అనే వ్యక్తి నుండి తాము ఆ భూమిని 2009 సంవత్సరంలో న్యాయబద్ధంగా కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఆ భూమిలో తామందరము ఇళ్లను నిర్మించుకున్నట్లు చెప్పారు. కాగా తాము అభూమిని అక్రమించుకున్నట్లు కొందరు ప్రచారం చేయడం తగదని చెప్పారు. ఇది మా కష్టార్జితమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కుర్ర మల్లమ్మ పర్వతాలు, బత్తుల రాంబాబు, గడ్డం నాగయ్య, అప్పనబోయిన హుస్సేన్, దారగాని వెంకటేశ్వర్లు, కుర్ర నాగమ్మ, జానపాటి వాసు, చింతల చెరువు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేసే సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సెకండ్ ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల ఎఎన్ఎంల సంఘం మండల అధ్యక్షురాలు వెంకటమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు చంద్రకళ, విజయలక్ష్మి వెంకటమ్మ, కావేరీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-చండూర్



ఎమ్మెల్సీ దయానంద్ నిధుల నుండి గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా విజ్ఞప్తి మేరకు గట్టుప్పల మండల కేంద్రంలోని 2 వ వార్డుకు (మాల) 5 లక్షలు రూపాయలు, మరో వార్డుకు మరో 5 లక్షల రూపాయలు మొత్తంగా 10 లక్షల రూపాయలు మంజూరీ చేయించారు. గట్టుప్పల మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఇడం కైలాసం ఈ సందర్భముగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పెదగాని ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌హయాంలో మొదలైన చేనేత ఆకలి చావులు

•చేనేత రంగాన్ని మోదీ విస్మరిస్తున్నారు

•నేతన్నలను బ్రతికించుకోవడానికి సీఎం కేసీఆర్ కృషి

•మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కాంగ్రెస్ హయాంలోనే చేనేత ఆకలి చావులు మొదలయ్యాయని, చేనేత రంగాన్ని పూర్తిగా తొలగించి టెక్స్ టైల్ రంగం మీదే ప్రజలు ఆధారపడేటట్లు చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ కాలనీలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొత్త పన్నులను విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నేతన్నలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ, విద్యుత్ రంగాలపై కక్ష సాధింపు చేస్తుందని విమర్శించారు. తన స్నేహితుడైన ఆదానిని ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా చేయాలనే ఆలోచనతోనే ప్రజల చేతిలో ఆదాయం లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఆనాడు ఆకలి చావులతో అలమటిస్తున్న నేతన్నలకు ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ జోల పట్టుకొని అయినా సరే మిమ్మల్ని కాపాడుకుంటానని హామీ ఇచ్చి ధైర్యాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. ఏ పథకాలతో నేతన్నలకు చేయూతనివ్వాలని ఆలోచన చేసి రాష్ట్రంలో నేతన్నలకు చేనేత బీమా పథకం, 40 శాతం వస్తువుల రాయి తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ కె దక్కింది అన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి పథకాలు లేవని, ఉన్నంతలో నేతన్నలను కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాబోయే కాలంలో పెరుగుతున్న ఆదాయాన్ని రాష్ట్ర ప్రజలకు పంచేందుకు మరెన్నో పథకాలను సీఎం కేసీఆర్ తీసుకురానున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ కు రాబోవు రోజుల్లో అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్వీ. కర్ణన్, మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, చేనేత చౌదరి శాఖ ఏడి ద్వారాక్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పొట్టబత్తుల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, చెరుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు గుర్రం ధనలక్ష్మి పున్న గణేష్, గంజి మురళి, దుడుగు లక్ష్మీనారాయణ, గుర్రం వెంకన్న విద్యావేత్త ఒంటెద్దు నరసింహారెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

•సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

•సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ. సలీం

•మహాపడావు రెండవ రోజు ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నా



నల్లగొండ కలెక్టరేట్



మిర్యాలగూడ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్పోరేట్ శక్తులకి అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం అని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని విభాగాలలో సమాన పనికి సమాన వేతనం అమలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానం ఒక దోపిడీ వ్యవస్థ అని దాన్ని రద్దు చేస్తామని తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ప్రకటించిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ వాగ్దానాన్ని మరిచి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారాబోయిన శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, వరికుప్పల ముత్యాలు, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొరకొండ వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లెనిన్, వివిధ సంఘాల నాయకులు నకరికంటి సుందరయ్య, అవురేష్ మారయ్య , సాగర్ల మల్లయ్య, పెరిక కృష్ణ ,పేర్ల సంజీవ, వెంకట్ రెడ్డి, పల్లె నగేష్,రవి,యుసిఫ్,కరుణాకర్, పరమేష్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, లతీఫ్, సుల్తాన్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, హమాలి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ భూ కేటాయింపు చేయాలి

•కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అటవీ భూముల్లో ప్రజా అవసరాల కోసం నిర్మాణాలు చేపడితే అందుకు బదులుగా ప్రత్యామయంగా నిబంధనలు అనుసరించి వేరే చోట భూకేటాయింపు, అటవీ యాజమాన్య హక్కు పత్రాలు అందజేసేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి అటవీ భూముల్లో సాగు నీటి శాఖ ఎత్తి పోతల పథకాలు, ఫైబర్ నెట్ వర్క్,హెలిప్యాడ్ ఏర్పాటు ఇతర పనుల విషయంపై చర్చించి అటవీ చట్టాలు, నిబంధనలు అనుసరించి అందుకు అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా అడవి పెంచేందుకు భూ కేటాయింపు ,అటవీ హక్కు పత్రాలు అంద చేసే విషయం పై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ అపూర్వరావు, డిఎఫ్ఓ రాంబాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల తనిఖీ

నల్లగొండ పట్టణంలో గొల్లగూడలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో ఇంకా చేపట్టవలసిన మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ,మంచినీటి సౌకర్యం కల్పించ వలసి వుందని అధికారులు వివరించారు. మౌలిక సదుపాయాలు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

•ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం పొళ్లవత్ తండా(టీ)లో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తొమ్మిది ఏళ్ల కాలంలో గిరిజనుల అస్తిత్వాన్ని గుర్తించి వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో తండాలను, ఆదివాసి గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో పాటు రూ. 20 లక్షలతో ప్రతి గ్రామ పంచాయతీకి భవనం నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమ సౌకర్యాల ఏర్పాటుకు కృషి

•ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పోలీస్ సిబ్బంది సంక్షేమం, సౌకర్యాల ఏర్పాటు కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎస్పీ అపూర్వరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన నూతన జిమ్, నూతన డాగ్ కెన్నాన్ భవనాలను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంగా ఉండుట కూడా ముఖ్యమని అందరూ ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలన్నారు. అందుకోసం వ్యాయామాలను రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిమ్ పరికరాలు, పోలీస్ లైన్ స్కూల్ లో కంప్యూటర్స్, ప్రొజెక్టర్, పోలీస్ కళా బృందంకి కంప్యూటర్, ప్రొజెక్టర్, స్క్రీన్ ల కోసం 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేసిన గారకుంట్లపాలెంకి చెందిన ఎన్నారై జొన్నగడ్డల వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాద రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు, ఎస్‌బీ డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, డిటిసి విఠల్‌రెడ్డి, ఎస్‌బీ సిఐ సూర్య నాయక్, డబ్ల్యూ పిఎస్ సిఐ కొండల్ రెడ్డి, డిటిసి సిఐ ఆదిరెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీను, ఆర్ఐలు స్పర్జన్‌రాజ్, హరిబాబు, సంతోష్, నరేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, ఆర్ఎస్.ఐలురాహుల్, నాగరాజు, సాయి రామ్, మమత, శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

•సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్‌లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 48వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అనేక పాఠశాలలో స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల ను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి ఎండి. అనీఫ్, కే.యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య లింగయ్య ఎం. దేవి, కోటయ్య, వెంకటనారాయణ, ఎస్.స్వామి, చెన్న కృష్ణయ్య, నాగయ్య, సోమలింగమ్మ పాల్గొన్నారు.



గృహలక్ష్మి గడువు పొడిగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గృహలక్ష్మి పథకం గడువు 30 వరకు పొడిగించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం దరఖాస్తుకు కేవలం 3 రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో నిజమైన పేదలు అవసరమైన సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకున్నందుకు మరో మూడు రోజులు గడువు ఇవ్వాలని కోరారు. పనులు వదులుకొని కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సర్టిఫికెట్లు రావడం లేదని గడువు పెంచితే అర్హులందరూ దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని దరఖాస్తు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు.ప్రత్యేకించి వితంతు మహిళలకు సంబంధించిన దరఖాస్తులు కాబట్టి మహిళలు సకాలంలో ఇవ్వలేకపోతున్నారన్నారు. వీరిలో వృద్ధులు మధ్య వయస్కులు చదువు లేని వారు ఎక్కువగా ఉన్నందున సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారన్నారు. అందుకే గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రేమిడల పరశురాములు, కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపారావు, శివ, భాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్నట్టే అభివృద్ధి



•సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి కావాలి •త్వరలోనే కేసీఆర్ పర్యటించే అవకాశం •ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణ ప్రజల కోరుకున్నట్టే పట్టణంలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం డీఈవో ఆఫీస్ నుండి కేశవరాజు పల్లి వరకు జరుగుతున్న ఆరు లైన్ల రహదారి నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కేవీ.రమణచారి, సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు నిర్మాణం పనులు సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు రోడ్డు నిర్మాణ పనులకు సహకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే డివైడర్, లైటింగ్, చెట్లను ఏర్పాటు చేసి సుందరి కరిస్తే పట్టణంలో ఆస్తుల విలువ పెరుగుతుందన్నారు. హైదరాబాదు రోడ్డులో ఏ విధంగా అయితే అభివృద్ధి జరిగిందో అదేవిధంగా డీఈఓ ఆఫీస్ నుండి అనిశెట్టి దుప్పలపల్లి రోడ్డు వరకుఅభివృద్ధి జరుగుతుందన్నారు. పానగల్లు రిజర్వాయర్ నుండి ఎస్ఎల్బీసీ వరకు కూడా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్, లేదా కేటీఆర్ పర్యటించే అవకాశం ఉందని కళాభారతి, నెక్లెస్ రోడ్, ఉదయ సముద్రం, కు శంకుస్థాపన ఐటీ హబ్ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఇప్పటికి 25 శాతం పనులు పూర్తయ్యాయని, 75 శాతం పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు కావాలనే ఆప్షన్‌ను తొలగించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

గృహ లక్ష్మీ పథకంలో రేషన్ కార్డు కావాలనే ఆప్షన్‌ను తొలగించాలని కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపెల్లి ఉపేందర్ అన్నారు.తిరుమలగిరి మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇంతవరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేని బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో రేషన్ కార్డు కావాలనే ఆప్షన్ను పెట్టడం సరికాదన్నారు. కాదన్నారు. కొత్త రేషన్ కార్డ్ ఆప్షన్ ఆన్లైన్లో పెట్టకుండా రేషన్ కార్డు లేని వారందరికీ కూడా గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

నిరుపేదల తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

శుక్రవారం 11 ఆగస్టు 2023

అరిబండి లక్ష్మీనారాయణ వర్ధంతి

కోదాడరూరల్ : మాజీ ఎమ్మెల్యే అరిబండ లక్ష్మీనారాయణ ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు కోరారు.లక్ష్మీనారాయణ చిత్రపటానికి ముత్యాలు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లింగయ్య, సైదులు, రామారావు, కృష్ణ, నాగార్జున్, ఉపేందర్ , భద్ర ,లక్ష్మయ్య, కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూలో పండ్లబండ్ల వ్యాపారులు చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని పండ్ల బండ్ల వ్యాపారస్తులు యూనియన్‌గా ఏర్పడి సీఐటీయూలో చేరారని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జరిగిన పండ్ల బండ్ల వ్యాపారుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణంలో కొత్త బస్టాండు, గాంధీబొమ్మ, పాత బస్టాండ్ అంబేద్కర్ బొమ్మ సెంటర్, వాణిజ్య భవన్ సెంటర్ లలో వ్యాపారం చేసుకునే సుమారుగా 500 కుటుంబాలు పండ్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాయన్నారు.రోజు వారీగా వారు ట్రాఫిక్ పోలీసుల బెదిరింపులతో,వివిధ పార్టీల ర్యాలీల సందర్భంగా,ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రోటోకాల్ సందర్భంగా వారి పట్ల దురుసుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు.హోల్ సేల్ పండ్ల వ్యాపారస్తులు,చిరు వ్యాపారస్తులకు పండ్లు వేయడమే కాకుండా ప్రత్యేకంగా ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోల పైన కింటాలకొద్దీ పండ్లు పెట్టి తమ ఏజెంట్ల ద్వారా లేదా గుమస్తాల ద్వారా అమ్మతున్నారని సరికాదన్నారు.అనంతరం పండ్ల బండ్ల వ్యాపారస్తులు నూతన కమిటీని ఎన్నుకున్నారు నూతన అధ్యక్షుడిగా చిత్రం భద్రమ్మ ప్రధాన కార్యదర్శిగా పద్మ కోశాధికారిగా కాశీమ్,గౌరవ సలహా దారులుగా పాపమ్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గోగుల సురేష్ ఎన్నికయ్యారు. ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి కోటగోపి, సోమలక్ష్మి, మంగమ్మ,కౌసల్య,వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





దాతృత్వం చాటిన లయన్స్ క్లబ్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్ ఎన్‌టీఆర్‌యూఎస్‌టీ వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్ట్ అడ్వకేట్ నక్కల సురేందర్ జన్మదిన సందర్భంగా ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన సాత్విక్ అనే బీద విద్యార్థికి స్థానికంగా ఉన్న అక్షరస్కూల్‌లో ఫీజు కట్టి దాతృత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ మంద పద్మారెడ్డి మాట్లాడుతూ మంచి భవిష్యత్ కోసం మా సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. లయన్ నక్కల సురేందర్ మాట్లాడుతూ మరింత సహకారం అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ కందుకూరు లక్ష్మయ్య, కోశాధికారి లయన్ గాదరబోయిన సురేష్‌యాదవ్, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు,లయన్ జలగం రామచంద్రగౌడ్, నక్కల నరేందర్, నక్కల శ్రీనివాస్, గోపాల్‌దాస్ విక్రమ్, చింతకింది మురళి, యాదగిరి, తుమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అరిబండి జీవితం ఆదర్శప్రాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరుడు, నిస్వార్థపరుడుగా మిర్యాలగూడ ఎమ్మెల్యేగా రెండుసార్లు సీపీఐ(ఎం) తరుపున గెలిచారన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితో, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, చిన్నం వీరమళ్లు, సీనియర్ నాయకులు పాశం వెంకటనారాయణ, రేపాకుల వెంకన్న పట్టణ కమిటీ సభ్యుడు మీసాల వీరబాబు, గుండు నర్సయ్య పాల్గొన్నారు.

జిల్లాలో గ్రంథాలయాల సమస్యలను పరిష్కరిస్తా

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.గురువారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు శాఖ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించేందుకు రూ.20 లక్షల మంజూరు కోసం తీర్మానించామన్నారు.అదేవిధంగా గ్రంథాలయ సంస్థలు సిబ్బంది కొరత వలన అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డుల నియామకం, వివిధ గ్రామాలలో చదువుకునే విద్యార్థుల కోసం రీడింగ్‌రూమ్స్ ఏర్పాటు, అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు రూ.10 లక్షల రూపాయలను పుస్తకాలు కొనుగోలు చేయడానికి కమిటీ తీర్మానించిందని వివరించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.వి సీతారామశాస్త్రి, కమిటీ సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య , జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, గ్రంథాలయ సభ్యులు దుగ్యాల రవీందర్‌రావు, రియాజుద్దీన్ సిబ్బంది రంగారావు, ఎంఎస్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.



చిన్నారుల మృతి బాధాకరం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో మట్టి గుంటలలో మునిగి ప్రాణాలు కోల్పోయిన అనిల్‌కుమార్, ఉపేందర్ మృతదేహాలతో పాటు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలం గణపవరం గ్రామానికి చెందిన పొట్ట శ్రీను మృతదేహాలను ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మార్చురీలో గురువారం పరిశీలించి సంతాపం వ్యక్తం చేశారు.ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారులు అకాల మరణం చెందడం తనను ఎంతో కలచి వేసిందన్నారు.చనిపోయిన వారికి నివాళులర్పించడంతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆమె వెంట వైస్‌ఎంపీపీ మల్లెలరాణి, రెడ్లకుంట సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు, మల్లెల బ్రహ్మయ్య ఇతర గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలి

- టీపీయూఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెంటయ్య

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యలన్నింటిని పరిష్కరించి బడుగు, బలహీన వర్గాలు అత్యధికంగా విద్యను అభ్యసించే పాఠశాల విద్యా రంగాన్ని పరిరక్షించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య కోరారు.గురువారం టీపీయూఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలోని అన్ని కేటగిరిల ఉపాధ్యాయులు, సర్వ శిక్షాఅభియాన్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని తెలిపారు. పాఠశాలలు మౌలిక వసతుల కొరతతో, పారిశుధ్య కార్మికులు లేక అపరిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ.) ఎం. సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ ధర్నాకు జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్ నిర్వాహకులుగా వ్యవహరించారు.ధర్నాకు పలు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ ధర్నాలో టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరి ప్రసాద్, గోదేశి రామారావులు, బ్రహ్మాచారి, పరంజ్యోతి, యాణాల వెంకట్ రెడ్డి, తిరుమలేష్, శ్రీనివాస్, దేవరాజ్, రవీందర్ రెడ్డి, రవి కుమార్, శ్రీనివాసరావు, ముత్తయ్య, సుధాకర్ రావు, వేణు గోపాల్ రావు, శ్రీనివాస చారి, లలితా కుమారి, సుధాకర్ రావు, రామినేని శ్రీనివాస్, శ్రీధరరెడ్డి, రేణుక, కళావతి, నాగేశ్వరరావు, గోవర్ధన్, ప్రభాకర్ , రజని, సాయికుమార్, బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, స్వాతి, సంతోష్‌కుమార్, కృష్ణారెడ్డి, శ్రీధర్, శంకర్, సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్యామ్‌ప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మోడీని సాగనంపే సమయం ఆసన్నమైంది



కోదాడలో...

నవతెలంగాణ-కోదాడరూరల్

పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా చట్టాలు తీసుకొస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం దాని నాయకుడు నరేంద్ర మోడీని సాగనంపే సమయం ఆసన్నమైందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. దేశవ్యాప్తంగా రెండు రోజులపాటు జరుగుతున్న మహాపడావ్ (మహా ధర్నాలు) కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐటీయూసీ,సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, స్వతంత్రానికి పూర్వమే సంపాదించుకున్న 42 రకాల కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి మిగిలిన చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా చట్టాలు తీసుకొస్తున్న ప్రధాని మోడీని సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు.అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.లతీఫ్, జిల్లా సహాయ కార్యదర్శి జీవీ రాజు, హమాలీ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాఘవరెడ్డి, నాగరాజు, నాగార్జున, శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, నాగుల్‌మీరా, కోటేశ్వరరావు, ఐలయ్య బ్రహ్మం, అరవింద్, మోసిన్, సాయికుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : అఖిలభారత ఐక్యసంఘాల పిలుపుమేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,ఐ ఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య మాట్లాడారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంద బలంతో కార్మిక వ్యతిరేక విధానాలు సాగిస్తుందన్నారు.జాతీయ సహజ వనరులైన సంపదను ప్రభుత్వం రంగ సంస్థలను స్వదేశీ విదేశీ పెట్టుబడిదారులకు కారు చవుకగా కట్టబెడుతుందన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడ్లను మారుస్తూ నాలుగు లేబర్ కోడలుగా మారుస్తూ చట్టం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జక్కుల రమేష్, వెంకన్న, దగ్గుపాటి సత్యానందం,పి.గోపి,కొత్తపల్లి లక్ష్మయ్య,నర్సింహారావు, ఐఎన్‌టీయూసీ నాయకులు చప్పిడిసావిత్రి, దేవగానిగోపయ్య, కాలువ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

అర్హులందరికీ గృహలక్ష్మీ పథకం ఇవ్వాలి

నవతెలంగాణ-చిలుకూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ఇవ్వాలని తెలుగుదేశం కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ డిమాండ్ చేశారు.గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గృహలక్ష్మి పథకానికి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేల మంది అర్హులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోదాడ నియోజక వర్గానికి 3,000 ఇండ్లను మాత్రమే ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు నాలుగేండ్లుగా అధికారంలో కొనసాగినప్పటికీ మూడు నెలలలో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందున గృహలక్ష్మి పథకాన్ని ఆరుబాటంగా ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేయడానికి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సాతులూరి గుర్వయ్య, రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ,నల్లగొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య, వైస్‌ఎంపీపీ జనపనేని జానకికృష్ణారావు, గంగిరెడ్డి సైదిరెడ్డి, కొల్లు భాస్కర్ పాల్గొన్నారు.

పాలకవీడు: గృహలక్ష్మి దరఖాస్తు కడుగులు ఈనెల 30 వరకు పెంచాలని కోరుతూసీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ మండలకార్యదర్శి కందగట్ల అనంత ప్రకాశ్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మటేష్, మండల నాయకులు మాతంగి ఏసురత్నం, కొండా పెద్ద ఎల్లయ్య, మీసాల స్వాములు, పొదిల బుచ్చయ్య, కొండ నాగయ్య, పొదిలి అంజి తదితరులు ఉన్నారు.

మునగాల: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువును నెలరోజుల వరకు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు కోరారు.ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ రావుల పెంటవెంకన్న,బ్రహ్మం,చిన్నసైదులు,అక్తర్‌పాషా పాల్గొన్నారు.



చిలుకూరులో..

మద్దిరాల: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 12వ తేదీని తుది గడువుగా నిర్ణయించడం సరికాదని, గడువును నెలరోజులపాటు కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు..ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,మండలకార్యదర్శి కల్లెపల్లి భాస్కర్ పాల్గొన్నారు.



పాలకవీడులో...

వినియోగదారుల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వినియోగదారుల హక్కుల(కన్స్యూమర్ రైట్స్)పై మండల పరిధిలో దుపహడ్ గ్రామంలో గడ్డిపల్లి కెవికెలో కృషి అనుభవం పొందుతున్న విద్యార్థినిలు గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామప్రజలకు చార్టులు, పోస్టర్‌ల ద్వారా వినియోగదారుల హక్కులు, బాధ్యతల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థినులు భాగ్యశ్రీ, శర్వాణి, మనోజ్ఞ, శ్వేత, పుష్ప, దివ్య, వైష్ణవి, దీపిక, శివాని, గ్రామస్తులు శ్రీనివాస్, రవీందర్, కవిత, సరిత, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డులను వెంటనే విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే నూతన రేషన్ కార్డులను విడుదల చేయాలని డీఎస్ఆర్ టెస్ట్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మండడి నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 9 ఏండ్లుగా నూతన రేషన్ కార్డులు లేకపోవడం వలన పేద బడుగు,బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ కార్యక్రమాలలో లబ్ధి పొందలేకపోతున్నారన్నారు నూతనంగా వివాహాలు జరగడం,వారికి సంతానం కలగిన వారికి కూడా నూతన రేషన్ కార్డులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో పాశం నర్సింహారావు, పొదిల తిరుపతి, పిట్టలబాలు, పోతులచంటి,మారగాని ప్రసాద్ ,మామిడి అశోక్, కె.ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు

పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోపి అన్నారు.సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో గురువారం ఉచిత గాలి కుంటు నివారణ టీకాలను చేసి మాట్లాడారు.అదేవిధంగా నట్టల మందు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శేఖర్,వెంకటేశ్వర్లు, అసద్,శ్రీను పాల్గొన్నారు.

12న సెమినార్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

'ఉమ్మడి పౌరస్మృతి - మణిపూర్ అల్లర్లు- బీజేపీ ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై ఈనెల 12 న పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.బుధవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌గ్రౌండ్‌లో వాకర్స్, భగత్‌సింగ్‌నగర్, చర్చి కాంపౌండ్‌లలోని మసీదులలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంతో వైషమ్యాలు సృష్టిస్తూ కుట్రలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్,ఏసోబ్ మైనార్టీలు మహమూద్, రెహమాన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజీపీలోనూ క్రీడాప్రాంగాణం ఏర్పాటు చేయాలి

- జెడ్పీ సీఈఓ సురేష్

నవతెలంగాణ-చివ్వెంల



ప్రతిజీపీలోనూ క్రీడాప్రాంగాణం ఏర్పాటు చేయాలని జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు.తెలంగాణ క్రీడా ప్రాంగణములు, బృహత్ పల్లె ప్రకృతివనాలు, ఇరిగేషన్ దశాబ్ది సంపద వనాలు, స్వాతంత్ర దినోత్సవ స్పెషల్ ప్లాంటేషన్, సోర్స్, సెగ్రిగేషన్ షెడ్లను సక్రమంగా వినియోగించడం తదితర అంశాలపై గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు రోజుల లోపల ప్రతి గ్రామపంచాయతీకి ఒకటి చొప్పున మండలంలోని 31 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలని తెలిపారు.. తదుపరి ప్రతి అవాసానికి 1 చొప్పున 27 తెలంగాణ క్రీడ ప్రాంగణంలు తదుపరి విడత పూర్తి చేయాలన్నారు.సూచించారు . అత్యవసరంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున తెలంగాణ క్రీడా ప్రాంగణములకు నేమ్ బోర్డ్స్ మూడు రోజుల లోపల తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు.మండలంలోని నాలుగు పూర్తయ్యాయని, మరొకటి ఉండ్రుగొండలో పూర్తి చేయాలన్నారు.రాజుతండా పీపీవీలో మొక్కలు తక్కువగా ఉన్నాయన్నారు.మరి కొన్ని మొక్కలు నాటించాలన్నారు.తెలంగాణకు హరితహారం 2023-24 ప్లాంటేషన్ లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటడం పూర్తి చేయాలని రోడ్డు వెంట నాటిన మొక్కలకు బ్రష్‌ఉడ్ ఫెన్సింగ్ చేయాలన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మన మండలంలో కేటాయించిన 30 వేల మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి,ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీవో గోపి, పంచాయతీరాజ్ ఏఈ లింగానాయక్, ఏపీఓ నాగయ్య, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-సూర్యాపేట

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక 30 వ వార్డులో బి.ఆర్.యస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు పుప్పాల వేణు, ఆనంద్ లు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు సీఎం కేసీఆర్ ఏ పార్టీ నుంచి వచ్చాడో తెలుసుకోవాలని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సామాన్య కార్యకర్త నుండి నేడు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగాడని తెలిపారు.త్వరలోనే బీఆర్ఎస్ డబ్బా ఖాళీ అవడం ఖాయం అన్నారు.ప్రజలకు పొర్లుదండాలు పెట్టిన నూట ఒక్క ప్రదక్షిణలు చేసిన బీఆర్ఎస్ ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 500 రూపాయలకు వంటగ్యాస్ ,పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు.

బోధకాల వ్యాధి నివారణకు ఆల్బెండజోల్ డీఈసీ మాత్రలు

- జోనల్ మలేరియా అధికారి స్వర్ణలత

నవతెలంగాణ-సూర్యాపేట

అర్హులైన ప్రతిఒక్కరూ ఆల్బెండజోల్ డీఈసీ మాత్రలు వేసుకొని బోదకాలు వ్యాధి రాకుండా జాగ్రత్త వహించాలని జోనల్ మలేరియా అధికారి స్వర్ణలత అన్నారు.గురువారం స్థానిక స్థానిక తాళ్లగడ్డలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల లో మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిరివెళ్ల రాజ్యలక్ష్మి రాజీవ్ నగర్ అర్బన్ వైద్యాధికారిణి భాగ్యశ్రీ, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ షాబుద్దీన్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ యాదయ్య, నరేష్, నరేందర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు రాజు, నరసయ్య, శ్రీనివాసరాజు, సూపర్వైజర్ జానకమ్మ,హెల్త్ అసిస్టెంట్లు వెంకన్న, కృష్ణమూర్తి,మనోజ్‌కుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది ,పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణంలోని అరిబండిభవన్‌లో గురువారం సీపీఐ(ఎం) నాయకులు అరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్ధంతి నిర్వహించారు.ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ అరిబండి లక్ష్మీనారాయణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న యోధుడని, ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యజించి, అనే ఆటుపోట్లు ను ఎదుర్కొని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఉద్యమాన్ని ఎంతో అభివృద్ధి పరిచారన్నారు.రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుండి ఆయనకు వచ్చే జీతం మరియు అలవెన్స్‌ను పార్టీకి విరాళంగా ఇచ్చి నిరాడంబరంగా ఉంటూ ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా జీవించారని తెలిపారు. ఆయన ఎప్పుడూ ప్రభుత్వ బస్సుల్లోనే ప్రయాణం చేసేవారని,ఏనాడు ఆయన జీవితంలో లగ్జరీ జీవితానికి అలవాటు పడని గొప్ప నాయకులన్నారు.ఆయన ఆశయ సాధన కోసం పాటుపడినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్ ,సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి, తాడోజు శ్రీను,పటాన్‌జాని, సట్టు శ్రీను, లింగయ్య, కోదాటి సైదులు, మాల్యాద్రి,శివ పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...

పాలకవీడు: సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ తెలిపారు.మండల కేంద్రంలో ఆయన 25వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి అనంత ప్రకాశ్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు ఏసురత్నం, కొండా పెద్దఎల్లయ్య, మీసాల సోములు,పొదిల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



పాలకవీడులో...

గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలని ధర్నా

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయకార్మికసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గృహలక్ష్మి దరఖాస్తులను స్వీకరణ తేదీని పొడిగించాలని గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానం మేరకు ప్రతి ఇంటికి రూ.5.50 లక్షలు ఇవ్వాలని కోరారు. ఆదాయం, కులం సర్టిఫికెట్లు తప్పనిసరి నిబంధనను ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్,సీఐటీయూ కన్వీనర్ సంఘీరాజు, గొల్లకొండ ఉపసర్పంచ్ తండ మధు, రైతుసంఘం నాయకులు పిక్క గణేష్ ,నిలుకొండ శివరాజయ్య మంగరవి, నాగలక్ష్మి, లలిత, సుజాత, కవిత, సరళ, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ జిల్లా అధ్యక్షునిగా సంజీవరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

డీసీసీ జిల్లా అధ్యక్షుడిగా అండం సంజీవరెడ్డిని ఎన్నుకున్నారు.ఆలిండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.సంజీవరెడ్డిది గుండాల మండలం నూనెగూడెం గ్రామం. డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పలువురు ప్రయత్నం చేసిన చివరకు సంజీవరెడ్డిని ఆ పదవి వరించింది.



శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి అన్నారు.గురువారం రాయగిరిలోని సోమా రాధాకృష్ణ ఫంక్షన్‌హాలులో గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతన స్కేలు మంజూరు చేస్తూ వివిధ శాఖలకు కేటాయింపు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ -IVనియామక ఉత్తర్వులను మంత్రి ముఖ్యఅతిథి హాజరై అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈరోజు శాశ్వత ఉద్యోగులుగా గ్రామ రెవెన్యూ సహాయకులకు నియామక పత్రాలను, 4 సంవత్సరాలు పనిచేసిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులను అందచేస్తున్న సందర్భంగా అందరికి నా శుభాకాంక్షలు తెలిపారు. మన జీవితంలో గొప్ప మార్పును సాధించుకోబోతున్నామన్నారు. మన ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం బహుశా మీరు ఊహించలేదన్నారు.ఈ స్థాయిలో ఒకేసారి జూనియర్ అసిస్టెంట్లుగా, రికార్డు అసిస్టెంట్లుగా మీ మీ చదువులను, సీనియారిటీని బట్టి ఈ రకమైన శాశ్వతమైన జీవితానికి భద్రతనిచ్చే



ప్రభుత్వ ఉద్యోగాలకు వస్తామనే విషయంలో ఎప్పుడూ ఎవరూ కలగనలేదన్నారు.ముఖ్యమంత్రి మొదటగా ప్రతిపాదన పెట్టినప్పుడు ఈ రాష్ట్ర నాయకులందరూ ఆశ్చర్యపోయారని, ఇది జరుగుతుందా లేదా అని నమ్మడానికి ఇబ్బంది పడ్డారని వివరించారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇది వీఆర్ఏ ల ఎన్నో ఏండ్ల కల అన్నారు.ఉద్యోగ భద్రత కల్పించే విషయంలో గ్రామ పంచాయితీలలో లక్ష రూపాయల వరకు జీతం తీసుకునే స్థాయి ముఖ్యమంత్రి కల్పించారన్నారు. తెలంగాణ సిద్ధించాక అన్ని రంగాలలో అడుగడుగునా అభివృద్ధి జరుగుతున్నదని, ప్రభుత్వం ప్రజల వద్దనే దగ్గరగా వుండాలని కొత్త గ్రామ పంచాయితీలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల ఏర్పాటుతో ప్రజల ఆశయాలను నెరవేర్చేలా అనేక పథకాలను ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కొత్త గ్రామపంచాయతీలు, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి జూనియర్ పంచాయతీ కారదర్శులను నియమించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి,డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు టి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు,ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ అనూరాధ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వీఆర్ఏలు, జేపీఎస్‌లు పాల్గొన్నారు.



మోడీది కార్మికవర్గ వ్యతిరేక ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరి

కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తూ కార్మిక వ్యతిరేకిగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో జాతీయ కార్మిక సంఘాల నాయకులు మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.గురువారం కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాపిత పిలుపులో బాగంగా రెండవ రోజు ఆర్డీవో కార్యాలయం ముందు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ,ఐఎఫ్‌టీయూ సంఘాల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వమించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్‌లకు కట్టబెడుతుందని విమర్శించారు.బీఎస్ఎల్ఎన్ రంగంలో పనిచేస్తున్న 75 వేలమందిని మోడీ అధికారంలోకి రాగానే తొలగించారన్నారు. ఎల్ఐసీని ప్రయివేట్‌పరం చేశారని,విమానయానం,రైల్వేలను ప్రైవేట్ వ్యక్తుల చేతులలో పెట్టారని విమర్శించారు.మణిపూర్‌లో భారత మతాలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగిస్తున్న అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నియంత్రించడం లేదన్నారు. మతోన్మాద,కార్మిక వ్యతిరేక బీజేపీని వచ్చే ఎన్నికలలో కార్మికులు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, సిల్వేర్ ఎల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, భాస్కర్, నాయకులు పంజాల మురళి, బుస శ్రీశైలం పాల్గొన్నారు.



కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

- కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బోరెడ్డి జ్యోతి అయోధ్యరెడ్డి

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా కృషి చేయాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి కోరారు.అందుబాటులో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి గురువారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఆలేరు నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు.పార్టీ మండలకమిటీతో పాటు గ్రామ కమిటీలను పునర్వ్యవస్థీకరణ చేసుకుందామని తెలిపారు.త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేసుకుని మండలంలో పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరం కృషి చేద్దామన్నారు.అందరి సహకారంతో రాబోయే ఎన్నికల్లో పార్టీనీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చుకుందామని పేర్కొన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షునిగా సంజీవరెడ్డి నియామకం పట్ల పార్టీ మండల కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,మోతీరాంతండా సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్,ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, మండలనాయకులు ధీరావత్ రాజేష్‌నాయక్,కోట సురేష్,బోరెడ్డి హనుమంతరెడ్డి,భూక్యా రమేష్‌నాయక్,ఆకుల సతీష్‌కుమార్,బండారి శ్రీనివాస్,కోట జహంగీర్, కూరెళ్ల బాలకృష్ణ, ఎండి.గౌస్‌మియా, వెంకటేష్‌నాయక్,మహేందర్‌నాయక్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

షాద్‌నగర్‌లో కాంగ్రెస్ సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు.కాగా ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,షాద్ నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ అలీఖాన్,జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి వంశీ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియో జకవర్గ ఇన్‌చార్జి వీర్లపల్లి శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల నాయకులు పాల్గొన్నారు.



ఆలేరులో అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినట్లు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు.గురువారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిడిపి నిదులను 8 మండలాలకు నాలుగు కోట్ల 71 లక్ష 90000 మంజూరయ్యాయి అన్నారు.వీటితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీసీ కమ్యూనిటీ హాల్,ఎస్సీ ,గౌడ ,కుర్మా ,యాదవ ,ముదిరాజు ,మున్నూరుకాపు ,పద్మశాలి ,మాల ,మాదిగ ,కుమ్మరి ,వడ్డెర ,కులాల వారికి మల్టీ లెవెల్ బిల్డింగులు మంజూరు చేస్తున్నామన్నారు.దీంతోపాటు చెక్ డ్యాం లకు 24 కోట్ల 2 లక్షల పదివేలు మంజూరయ్య అన్నారు.ఈ నిదులతో ఏడు చెక్ డ్యామ్ లు నిర్మాణం చేయనున్నామని తెలిపారు.మల్లాపురం ,చిన్న కందుకూరు, సికిందర్ నగర్ ,రేణిగుంట ,కొలనుపాక ,ఆత్మకూరు గ్రామాల్లో నిర్మాణం జరుగుతుందని వివరించారు .భారీగా అభివృద్ధి నిదులు మంజూరు చేసినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ ,జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ,ఆలేరు ఎమ్మెల్యే గొంగడిసునీత మహేందర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జెడ్పిటిసి తోటకూరి అనురాధ ,ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య ,నాయకులు గంగుల శ్రీనివాస్ ,నరేందర్ రెడ్డి ,బీసు చందర్ పుట్ట మల్లేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి త్రిబుల్ ఆర్ అంశం అనేది కేంద్రం పరిధి అని చెప్పిన సందర్భంలో త్రిబుల్ ఆర్ భూ బాధిత రైతులు రెండు రోజుల క్రితం ఢిల్లీకి వచ్చి ఇక్కడ తెలుసుకున్న నిజాలను మీకు ఈ మెసేజ్ ద్వారా తెలుపుతున్నామని భూ బాధిత రైతులు అన్నారు. శుక్రవారం వారు న్యూఢిల్లీ నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మీకు దండం పెట్టి చెపుతున్న మేము గత రెండు రోజుల నుండి ఢిల్లీ లో కలిసిన కేంద్ర మంత్రులు, అధికారుల ద్వారా తెలుసుకున్న విషయం ఏమిటంటే రీజినల్ రింగ్ రోడ్ పూర్తిస్థాయి లో రాష్ట్ర ప్రభుత్వం చొరువతో జరుగుతున్నదన్న విషయం మాకు ఈ ఢిల్లీ కి వచ్చిన సందర్భంగా అర్థం అవుతుంది.దయచేసి ఇప్పటికైన ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ దగ్గరికి మమల్ని ఒకసారి తీసుకెళ్తే మా భాధ ను మీ ద్వారా సీఎం కుతెలియ జేసుకుంటామని తెలిపారు. ఈ సహాయము వలన మా మద్దతు



మీకు ఎల్లవేళలా ఉంటుందని వేడుకుంటూ ఢిల్లీ లోని రీజినల్ రింగ్ రోడ్ బాధిత రైతులు మీడియా ద్వారా తెలియజేస్తున్నారు...ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతులు పాండు, మధుసూదన్, అనిల్, మల్లారెడ్డి, యాదిరెడ్డి, వైకుంఠం, నరేందర్ రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.వెంకటమ్మ బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బాలాజీ షాపింగ్ మాల్ నిర్వాహకుడు కృష్ణరామ్‌చౌదరి 130 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లకు సంబంధించి డబ్బులు సమకూర్చి ఇచ్చారని తెలిపారు. డిపో మేనేజర్ వెంకటమ్మ, స్కూల్ ప్రిన్సిపాల్ కె.దీప బాలాజీ షాపింగ్ మాల్ నిర్వాహకులు కృష్ణరామ్‌చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీహెచ్‌ఎం.చారి, బి.రామచంద్రం, ఎంఎ.రసూల్, యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిష్టయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య గుండె జబ్బు వచ్చి కోలుకున్న సందర్భంగా ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి నివాసంలో కలిసి పరామర్శించారు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల చేయడంతో పాటు , 40 ఏండ్ల కాలం నుండి ఉన్న 30పడకల ప్రభుత్వఆస్పత్రిని 100 పడకలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం ఏసీరెడ్డిభవనంలో ఈనెల 13,14వ తేదీల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ, మండల కమిటీల సమావేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా మారుస్తామని, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, గత శాసనసభ ఎన్నికలకు ముందు ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్నికల బహిరంగ సభలో ప్రకటించి నాలుగేండ్లవుతున్నా ఆ హామీలు అమలుకు నోచలేదన్నారు.ఎన్నికలకు ముందు ఏదో కల్లబొల్లి మాటలు చెప్పకుండా, ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం, ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపన ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆలేరు కొలనుపాక, ఆలేరు, బహదూర్ పేట, మంతాపురి, అమ్మనబోలు గ్రామాల మధ్య లోవర్ బ్రిడ్జిలు ఉండడం వలన వర్షాకాలంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు.గుండ్లగూడెం రైల్వే గేటు నుండి పెంబర్తి రైల్వేగేట్ వరకు పాత రహదారిలో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయిందన్నారు.తద్వారా గుండ్లగూడెం, శివలాల్‌తండా, పటేల్‌గూడెం, శ్రీనివాసపురం గ్రామ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే ఈ రోడ్డును ట్యాపింగ్ చేయాలని కోరారు. అనేక సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణం నాలుగున్నరేండ్లుగా పూర్తి కాలేదన్నారు. ఆలేరు మున్సిపాలిటీగా ఏర్పడి ఐదేండ్లవుతున్నా సొంత భవనం లేక, చెత్త డంపింగ్ యార్డ్ నిర్మాణం చేసుకోలేకపోయారని దుయ్యబట్టారు.పట్టణంలో విస్తరిస్తున్న ఇండ్ల నిర్మాణానికి అనుగుణంగా సీసీరోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం జరగలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, వ్యవసాయకార్మిక సంఘం అధ్యక్షులు జూకంటి పౌల్, సీఐటీయూ మండల కన్వీనర్ మోడీ గారి రమేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు నల్లమాస తులసయ్య, గణగాని మల్లేష్, పిక్క గణేష్, చెన్నరాజేశ్, జాలపు లక్ష్మీ, యాదగిరి, కేతావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బలవన్మరణానికి పాల్పడిన యువతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తన కూతురు స్వాతిని ప్రేమ పేరుతో మోసం చేయడంతోనే ఆత్మహత్య చేసుకుందని తన కూతురు చావుకు కారణమైన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీనుకు మృతురాలి తండ్రి బహద్దూర్ పేటకు చెందిన జెట్ట వెంకటేష్ ఫిర్యాదు చేశారు.కూశ్ళ శ్రీధర్ తండ్రి చిన్న సత్తయ్య అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలనుండి తన కూతురును ప్రేమించాలని వత్తిళ్లకు గురి చేసాడని లేకపోతే చంపేస్తా అని బెదిరింపులకు గురిచేశాడని ఆరోపించారు.ప్రేమ పేరుతో మోసం చేసి ఇటీవల వేరే అమ్మాయిని పెళ్లి చేసుకోవడంతో తనను పెళ్లి చేసుకుంటానని వేరే అమ్మాయిని ఎలా వివాహం చేసుకున్నావని నిలదీయడంతో ఫొటోలు బయట పెడుతానని బ్లాక్ మెయిల్ చేసాడని అన్నారు. దాంతో శనివారం మధ్యాహ్నం గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడిందని చికిత్స పొందుతూ బుదవారం చనిపోయిందని ఫిర్యాదు లో పేర్కొన్నారు.తన కూతురు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ ఐపీసీ సెక్షన్ 306, 420, 506 ప్రకారం నిందితుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

వ్యవసాయ క్షేత్రం వద్ద నగదు చోరీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని రామసముద్రం ప్రాంతానికి చెందిన లక్కాకుల వెంకటేష్ ఇటీవల ,రామసముద్రం వ్యవసాయ పనుల నిమిత్తం 40 వేల రూపాయలు కూలీల కొరకు తన మోటార్ సైకిల్ లో పెట్టుకొని వ్యవసాయ క్షేత్రం వరకు వెళ్లి తన పనులు చూసుకుంటుండగా మోటార్ సైకిల్ డిక్కీ పగలగొట్టి పెద్ద మొత్తంలో కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు దొంగలు ఎత్తుకెళ్లారని స్థానికులు తెలిపారు . 5 ఎకరాలు వరి సాగు వేరేచోట అప్పు చేసి మరి తెచ్చాడు. ఇందులో డిక్కీ పగలగొట్టి మరి దొంగలు డబ్బులు ఎత్తుకు వెళ్లడంతో రైతులబోధిపోమంటున్నాడు. పోలీస్ స్టేషన్లో ఎస్సై జి వెంకట శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు . వరుస దొంగతనాలతో ఆలేరు పట్టణం పరిసర ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అనుమానితులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.దొంగతనాలు నివారించడానికి పట్టణంలో పోలీసుల నిగా పెంచాలని పట్టణ మండల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నందనం గ్రామంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.భువనగిరి మండల ప్రజాప్రతినిధులు,నాయకులు ముందుకు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేవారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతుబంధు సమితిజిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్,ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, ,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జనగాం పాండు,జక్కారాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కం మల్లయ్య, ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్, మండల ప్రధానకార్యదర్శి నీల ఓంప్రకాష్‌గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, సింగిల్ విండో వైస్‌చైర్మెన్ కేతావత్ మహేందర్‌నాయక్, సర్పంచ్ కడమంచి ప్రభాకర్,జక్కా రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కేశవపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, జడల యశీల్‌గౌడ్, సిల్వేరు ఏసు,కోట పెద్దస్వామి, సందెల సుధాకర్,పుట్ట వీరేష్, నోముల మహేందర్‌రెడ్డి,ర్యాకల శ్రీనివాస్, హనుమ గంటి వెంకటేష్,చుక్కల శంకర్,చుక్కల దుర్గయ్య, నల్లమాస సత్యనారాయణ, మట్ట ధనుంజయ్‌గౌడ్,జమ్ముల రమేష్, ఎల్లంల బాల మల్లేష్ పోల ప్రవీణ్, సిల్వేరు మధు పాల్గొన్నారు.







గృహలక్ష్మీ పథకం నిరంతరం కొనసాగించాలి

నవతెలంగాణ-చివ్వెంల

గృహలక్ష్మీ పథకాన్ని నిరంతరం కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి, ఖమ్మంపాటి రాము డిమాండ్ చేశారు.గురువారం చివ్వెంల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు, ధర్నా నిర్వహించి, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో, సిద్దుల వెంకన్న, భాష, రామకృష్ణ, రజిత, బేగం, బికారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యే బరిలో నిలుస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యే బరిలో నిలుస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి తెలిపారు.గురువారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటుచేసినవిలేకర్లతో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటన బీజేపీ నిరంకుశ పాలానికి నిదర్శనమన్నారు.దేశంలో మహిళలకు రక్షణ కల్పించకపోవడం బీజేపీ ప్రభుత్వ అసమర్థత అన్నారు.30 సంవత్సరాలుగా ఎంతోమంది పేద విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులుగా చేశానని తనకు అవకాశం ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి తన శక్తి మేరకు సేవ చేస్తానన్నారు.యోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మన ఊరు- మన కాంగ్రెస్ నినాదంతో ప్రజల ముందుకెళ్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు ఉన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

నవతెలంగాణ-కోదాడరూరల్

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు కాని, స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు. కాబట్టి ఇంటి నంబర్ అయినా సరే లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా సరే దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారులు తమతమ దరఖాస్తులను దరఖాస్తు ఫామ్ మీద ఫిలప్ చేసి, మీ దగ్గర ఉన్న ఆధార్, రేషన్ కార్డ్, ఇతర ఏ ఆధారాలు ఉంటే అవి జతపరిచి దరఖాస్తు చేసుకుంటే చాలన్నారు.ఇది నిరంతర ప్రక్రియ. ప్రతినియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3వేల ఇండ్లు పూర్తి అయిన తర్వాత రెండో దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కాబట్టి ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు.దశల వారీగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి అమలు చేస్తామని తెలిపారు.

12న సెమినార్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఉమ్మడి పౌరస్మృతి, మణిపూర్ పరిణామాలు, బీజేపీ ప్రభుత్వ విధానాలు అంశంపై ఆగస్టు 12 మధ్యాహ్నం 2 గం.లకు సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు.గురువారం మండలకేంద్రంలో ఆవాజ్ కమిటీ మండల నాయకులు, ప్రజాసంఘాల సమావేశంలో సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశంలో ఆవాజ్ నాయకులు మహ్మద్ లతీఫ్, సయ్యద్, నజీర్, ప్రజాసంఘాల నాయకులు ఒగ్గు శ్రీను, వలపట్ల శోభన్‌బాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మద్యం టెండర్లపై ఉన్న సోయి పేదల ఇండ్లపై లేదు

నవతెలంగాణ-కోదాడరూరల్

మద్యం టెండర్లపై ఉన్న సోయి పేదల ఇండ్లపై లేదని టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు.గురువారం పట్టణంలోని ఆమె నివాసంలో మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు 9 ఏండ్లుగా సొంతింటి కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని నేడు హడావుడిగా ప్రభుత్వం అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోమనడం అది కూడా రెండు రోజులే గడువు ఇవ్వడం గృహలక్ష్మి పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయడమేనన్నారు.గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును ఈనెల 20 వరకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మడగలం నర్సమ్మ, లింగనబోయిన పల్లవి, ఎలిశెట్టి లక్ష్మీప్రసన్న, ఉమా, శైలజ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అసలైన అభివృద్ధి జరుగుతుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బానోత్ మహేందర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చివ్వెంల మండలం రోళ్ళబండ తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.బంగారు తెలంగాణ కల సాకారం అవుతుందని భావించిన యువతకు కేసీఆర్ ప్రభుత్వం నిరాశే మిగిల్చిందని విమర్శించారు. గంపెడాశతో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతను నైరాశ్యంలో పడేశారన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్ ఆలేటి మాణిక్యం, భానోత్ మహేందర్, నర్సింహా, సాయి, ఉపేందర్, నరేష్, శరత్, భరత్ చంద్ర, గణేష్, భరత్, రాము, మదార్, నరేష్, అరుణ్, తరుణ్, మాలోతు గాంధీ, మాలోతు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరసన

నవతెలంగాణ-నేరేడుచర్ల

16 ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల ఆవరణలో సెకండ్ ఏఎన్ఎంలుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 26వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి, ఎలాంటి పరీక్షలు లేకుండానే, సెకండ్ ఏఎన్ఎంలుగా ఉన్న మమ్మల్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు ఎం.రేణుక, జి.సునీత, సెకజి ,మమత, నాగేంద్ర, నాగమణి, నాగేంద్ర, భూలక్ష్మి, ఆర్.నాగేంద్ర, శ్యామల పాల్గొన్నారు.

తుంగతుర్తి: రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం డిమాండ్ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహిస్తున్న



మఠంపల్లిలో...

ఏఎన్ఎం లకు మద్దతు ప్రకటించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు ఎర్రభారతి, జయమ్మ, స్వప్న, రజిత,కమల, రూప,బేబీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి :సెకండ్ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.ఈకార్యక్రమంలో టి.సైదమ్మ, ఆర్.సీతమ్మ, ఎం.రజిని, సీతమ్మసరిత, భూదేవి, సుజాత,ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

మోతె: స్థానిక పీహెచ్‌సీ వద్ద సెకండ్ ఏఎన్ఎంల ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మట్టిపల్లి సైదులు మద్దతు తెలిపారు.ధర్నా కొనసాగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు గుంటగాని ఏసు,సెకండ్ ఏఎన్ఎంలు జయసుధ,ఫర్వినా, నాగలక్ష్మీ శోభ, నిర్మల, రాధిక, వనజ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు విధులను బహిష్కరించి నల్లబ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రమాదేవి,మాధవి, వెంకటమ్మ, యశోధ, రజిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సింగయల్లగౌడ్, ఎలమకంటి యాదగిరి, ఉయ్యాల పున్నయ్య, పెరుమాళ్ల శేఖర్, నర్సింగ వెంకన్న, నర్సింగ శ్రీను, మెట్టు శ్రీను, మెట్టు వెంకన్న, మేడే రాజు,పెరుమాళ్ యాదగిరి, బుర్ర నరేష్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేశారు.నూతనంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం పట్ల హర్షం వ్యక్తం

నవతెలంగాణ-కోదాడరూరల్

రేషన్ డీలర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు కనమర్లపూడి. శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం డీలర్ల సమస్యలు పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో రంగా థియేటర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ,కేటీఅర్, మంత్రి జగదీశ్ రెడ్డి, ఏమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తీగల. అశోక్ కుమార్, గొల్లపూడి శ్రీనివాస్, పట్టణ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదా కల్యాణిసుధాకర్, ప్రధాన కార్యదర్శి కాంపాటి సునీత వీరబాబు, కోశాధికారి మెంటా సత్యవతి హరి, సహ కార్యదర్శి నేరెళ్ల ఉష అశోక్, చిలుకూరు మండల ప్రెసిడెంట్ పూర్ణ చందర్ రావు, నడిగూడెం ప్రెసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రేషన్ డీలర్ల సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ లక్ష్మీగోవర్ధన్ , శ్రీను, సుగుణ, అనిత, రమణ, అలివేలు, రాము, విజయలక్ష్మి, రజియాబేగం, నిమ్మల రాజు, వీరయ్య, రాంబ్రహ్మం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితంలో విజయం సాధించొచ్చు

నేరేడుచర్ల : విద్యతోనే జీవితంలో విజయం సాధించవచ్చు అని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పెంచికలదిన్నె మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు వారి తాతగారైన అరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందజేశారు.అరిబండికి విద్యా అన్న ,విద్యార్థులు అన్నా ఎంతో ఇష్టమని ఆయన ఆశయ సాధనలో మనవడిగా 2002 నుండి విద్యార్థుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు లక్ష్మీనారాయణ కారణమన్నారు.విద్యాపరంగా ఏ అవసరం వచ్చినా సంస్థను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, కొప్పు రామకృష్ణగౌడ్, కాసాని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్‌గా రాజేశ్వర్‌రావు

చివ్వెంల : హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే కోటర్స్ నందు తన నివాసంలో రాజేశ్వర్‌రావు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నియమితులైన సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రూబెన్ గాజ్వెల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వీట్స్ పెట్టి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా రాజేశ్వర్‌రావు ఎన్నికకావడం పట్ల రాష్ట్రంలోని క్రైస్తవులంతా గర్వపడుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర క్రైస్తవుల పక్షాన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముల్లంగి జాకబ్‌రాజ్, జయంత్, మాణిక్యారావు, యోహాను,ఎంఎన్.రావు, దేవదాసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మణిపూర్ మారణకాండను, మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం,హత్యలను ఖండించి, దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యూ, పీఓడబ్ల్యూ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లాకేంద్రంలోని 60ఫీట్ల రోడ్ నుండి బస్టాప్ మీదుగా పూలే విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న గొడవ లో తక్కువ జాతికి(కుకి) చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం యావత్ 140 కోట్ల భారతదేశ జనాభాను ప్రపంచ దేశాల ముందు తలదించుకునేలా చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు రేణుక, కోశాధికారి జయమ్మ, పీడీఎస్‌యూ నాయకులు శైలజ, రమణ,మానస, లక్ష్మి, దేవి, రమణ, పద్మ శోభ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణంలో రామన్నపేట-భువనగిరి రోడ్డులో నూతనంగా చేస్తున్న రోడ్డు వెడల్పు నిర్మాణంలో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వరికల్ గోపాల్, నాయకులు నన్నూరి శంకర్‌రెడ్డి, ఉయ్యాల లింగస్వామిగౌడ్, పోశబోయిన మల్లేశ్‌యాదవ్, చిట్టిమళ్ళ శ్రవణకుమార్, వల్లమళ్ళ శ్రీనివాస్, వల్లమళ్ళ యాదగిరి, వల్లమళ్ళ మహేష్, కట్ట మహేందర్, నకిరెకంటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.మంత్రి కేటీఆర్ పర్యటన సమావేశ ఏర్పాట్లను బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పాక వెంకటేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, కందాడ భూపాల్‌రెడ్డి,లింగస్వామి, రావులశేఖర్‌రెడ్డి,దొడ్డమోని ,చంద్రం, కౌన్సిలర్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన బాధ్యులను శిక్షించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మణిపూర్ రాష్ట్రంలో కుకీ, నాగ ఆదివాసి మహిళలపై అత్యంత అమానుషంగా నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం చేసిన వారిని బైరాన్ సింగ్,మోడీ ప్రభుత్వాలు కటినంగా శిక్షించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రామ నర్సయ్యపీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మణిపూర్‌లో జరుగుతున్న హింసకాండకు ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నా తీరును వ్యతిరేకిస్తూ పట్టణంలోని శ్రీ విద్యా కాలేజీలో పీడీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నూనె కళ్యాణ్ ,నాయకులు బాను, రాకేష్, సతీష్, నాగరాజు, సదిప్,సత్యవతి,సునీత,రోజా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోదాడరూరల్ :ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యర్రవరం స్టేజి వద్ద మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం గ్రామానికి చెందిన పొట్ట శ్రీను (37) ముత్యాలమ్మ పండుగ చేసుకునేందుకు వారి కుటుంబ సభ్యులను ఆటోలో పంపించి అతను బైక్ మీద కందిబండ వెళుతున్న క్రమంలో మార్గం మధ్యలో మేళ్లచెరువు నుంచి కోదాడ వైపు వస్తున్న లారీ బైకుని ఢీకొనడంతో శ్రీనుకి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందాడు. మృతుడి భార్య కోటేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీతవెంకన్న,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పల్లవెంకన్న, ఉప సర్పంచ్ మన్యం రమేష్, పెద్దింటి మధు,కాట్ల చిన్ననరేశ్, శ్రావణ్,శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

ఎంఎల్ఏ భగత్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నీమా నాయక్ తండ గ్రామపంచాయతీ నుండి నూతన గ్రామపంచాయతీగా పూల్య తండాను ఏర్పాటు చేసినందుకుగాను గురువారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్‌ను హాలియాలోనికి క్యాంప్ ఆఫీసులో కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్, గ్రామశాఖ అధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్, రమావత్ చంద్రశేఖర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు మోతి రామ్, కమీలియా, శ్రీను, కొండ, రమేష్, స్వామి నాయక్, వెంకట్రామ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న రాజయ్యకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ నాయకుడు మందుగుల రామారావు తండ్రి చిన రాజయ్య మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, చెరుకు శంకర్, శ్రీను బొంగు, బొంగు శంకరయ్య, ఉమెత్తుల మందుగల శేఖర్, మర్రి నరేష్, అనంతల శంకరయ్య, నాగరాజు జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కుదభక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బండకింది తండా అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ లావణ్య కుమారి హాజరై మాట్లాడుతూ.మహిళలు తల్లిపాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించడం వలన పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆరు నెలల తర్వాత పోషకాలతో కూడిన ఆహారం అందించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దే అనే అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్ సుగుణ, వార్డ్ మెంబర్ పూలమ్మ చిన్న పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

భోజన కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-చండూర్

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి టెస్టులకు వచ్చే గర్భిణియైన స్త్రీలకు, ఇతర రోగులకు బోజనాలు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని ఎంపీపీ పల్లె కల్యాణి రవికుమార్ ప్రారంభించారు. ప్రతి సోమ, గురువారాలలో టెస్ట్ లకు వచ్చే గర్భిణియైన స్త్రీలకు ఐసిడిఎస్ వారు హెల్త్ సెంటర్‌లో భోజనాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న ఎంపిడిఓ యాకుబ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ కజ్జాముహిద్దీన్ , హెల్త్ ఆఫిసర్లు రాజు, బ్లెస్సీ నరింగ రావు, ఐసిడిస్ సుజాత ఆశాలు ఎఎన్ఎంలు తదితరలు పాల్గొన్నారు.

తాడి కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ ను గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలానికి చెందిన జిల్లా గౌడ సంఘం నాయకులు చెరుకు లింగం గౌడ్, పందుల రాములు గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రోజురోజుకు తాటి చెట్టు పై నుండి పడి చనిపోతున్న గీత కార్మికుల సంఖ్య పెరుగుతున్నదని, ప్రమాదాలను అరికట్టడానికి సేఫ్టీ మోకులను అందించాలని కోరగా మొదటి విడతలో 15 వేల మంది గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ అన్యాయానికి కారకులు ఎవరు?

10 వతరగతి విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ ఆవేదన..
గాంధీజీ విద్యార్థికి రీకౌంటింగ్‌లో 10/10 జీపీఏ మార్కులు
విద్యార్థికి అభినందనలు



నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన గొలనుకొండ శ్రవణ్ రేగట్ట గ్రామంలో ఒక నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి వెంకన్న కొడుకు తెలివితేటలను గమనించి ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తే మంచి మార్కులు వస్తాయన్న ఉద్దేశంతో చదివించాడు. మార్చి 2023 లో జరిగిన పదో తరగతి ఫలితాల్లో 9.8 గ్రేడ్ పాయింట్లను విద్యార్థి సాధించాడు. ఎప్పుడు స్కూల్ టాపర్‌గా ఉండే శ్రవణ్ 10 గ్రేడ్ పాయింట్లు రాకపోవడం ఏమిటని గమనించిన పాఠశాల యాజమాన్యం విద్యార్థికి తెలుగులో 10 పాయింట్స్‌కు 9 పాయింట్స్ ఎలా వచ్చాయని రీకౌంటింగ్ కై బోర్డ్ ఆఫ్ ఎస్ఎస్సి కి దరఖాస్తు చేసుకున్నారు. ఆ రీ-కౌంటింగ్ సమాధాన పత్రము జిరాక్స్ కాపీ పోస్టులో బుధవారం సాయంత్రం రాగా.... అది తెరిచి చూసేసరికి తెలుగులో పార్ట్ -ఏ లో 60 మార్కులకు 57 మార్కులుని, పార్ట్- బి లో 20 మార్కులకు 19 మార్కులను మొత్తం మార్కులు 66 అని ఉంది. మొత్తం మార్కులు 76 అయితే 66 గా వేసాము, నీ మార్కులు 76 ఇంటర్నల్ మార్కులు 20 కలిపితే మొత్తం 96 మార్కులతో 10/10 జీపీఏ సాధించావని మెమోను, లెటర్‌ను పంపించారు. గాంధీజీ విద్యాసంస్థలలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించి శ్రవణ్ ను శాలువా, జ్ఞాపకాలతో విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, మాట్లాడుతూ తెలివైన విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ అన్ని అవకాశాలు కోల్పోయాడని, ఇటువంటి పొరపాట్లు జరగకుండా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. సన్మానం అనంతరం విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు మొదటగా ప్రకటించినప్పుడు 10/10 జీ.పీ.ఏ. వచ్చి ఉంటే రజక కులంలో పుట్టిన నాకు బీసీ రిజర్వేషన్ ద్వారా బాసరలో త్రిబుల్ ఐటీ సీటు వచ్చేదని లేదా ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫ్రీ సీట్ వచ్చి ఉండేదని అవన్నీ నేను కోల్పోయానని, నేను బాగా చదువుతాననే నమ్మకంతో మా అమ్మానాన్నలు అప్పులు చేసి చదివిస్తున్నారని, పేపర్లు దిద్దే ఉపాధ్యాయుల పొరపాటు వలన నేను అన్ని అవకాశాలను కోల్పోయానని, భవిష్యత్తులో నాలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి శ్రద్ధ వహించి తప్పులు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిదుతాం

- మధ్య అమ్మకాల్లో తెలంగాణదే మొదటి స్థానం
- తెలంగాణలో బహుజన రాజ్యం రావాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్‌లో విద్యకు 60 వేల కోట్లు కేటాయించి, తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్వేరోస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విద్యార్థి గర్జనకు ఆయన హాజరై ప్రసంగించారు. కేసీఆర్ పాలనలో విద్యకు నిధులు కేటాయించమంటే, మద్యానికి అధిక నిధులు కేటాయించి మద్యం అమ్మకాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపారని ఆరోపించారు. మద్యం టెండర్లలో స్వయంగా మంత్రులే బినామీ పేర్లతో టెండర్లు వేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమయిందని తెలిపారు. పేద విద్యార్థులకు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. కాళేశ్వరం కాంట్రాక్టర్లకు వేలు కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం పేద విద్యార్థులు చదువే పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ ఫెలోషిప్ ద్వారా విదేశీ విద్య అభ్యసన పేద విద్యార్థులకు ఫ్లీజ్ రియంబర్స్మెంట్ ఇవ్వడంలేదని విమర్శించారు. విద్యకు బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారో కేసీఆర్‌తో చర్చించుటకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే కేసీఆర్ దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు,గృహలక్ష్మి అంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు.పేద ప్రజల అభివృద్ధిపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 2014 నుండి ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు.99 శాతమున్న పేదలకు సంపద, రాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో వరుసగా పోటీ పరీక్షల షెడ్యూలు విడుదల చేయడంతో లక్షలాది మంది గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రూప్-2 అభ్యర్థుల విన్నపం మేరకు మరో మూడు నెలలు గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాన్షిరాం స్ఫూర్తితో యువతను నాయకులుగా తీర్చిదిద్ది వారికి స్థానిక సంస్థల్లో యువతకు 30 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి,ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లో షాడో మంత్రులుగా నియమిస్తామన్నారు. అనంతరం ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అందరికీ విద్య అనేది దురదృష్టవశాత్తు రాజకీయ సమస్యగా మారిందని విచారం వ్యక్తం చేశారు. పేదల విద్యపై ఆధిపత్య పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. విద్యార్థి,యువత కోసం బడ్జెట్ లో 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని బీఎస్పీ హామీ ఇవ్వడం హర్షించదగ్గదన్నారు. స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ ముదిగొండ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాబా, మహిళా విభాగం రాష్ట్ర ఇంచార్జ్ మాధవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి అందే అజయ్, జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలతో మాటా మంతి

నవతెలంగాణ-నిడమానూరు

నిడమనూరు మండల కేంద్రంలో వ్యవసాయ మహిళ రైతు కూలీలతో మాట మంతీ కార్యక్రమంలో బిజేపి నియోజక వర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిడనూరు జనరల్ సెక్రెటరీ రామలింగం, మహిళా మేచ్చా మండల అధ్యక్షురాలు శిరీష, రాము తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరు సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ మల్లమ్మ, నాయకులు సామ రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రమేష్, నాగరాజు, రఘు, శ్రీధర్, గోపి, వినయ్, లింగారెడ్డి, జాన్ రెడ్డి, మహేశ్ రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణ, బి జి ఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనుల సంప్రదాయ పండుగ తీజ్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్ అని కొండమల్లేపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.దసురు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జానిగాని తండాలో గిరిజనులు జరుపుకునేటటువంటి శీతల పండుగ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు తండాలలో తేజ్ పండుగ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. గిరిజనుల పాడిపంటలు మంచిగా పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని తేజ్ వేడుకలు గిరిజనులు జరుపుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆర్ రమేష్ నాయక్, గిరిజన పెద్దలు, గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మతిస్థిమితం సరిగా లేని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు ,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నాగేండ్ల వెంకట్ రెడ్డి కుమారుడు నాగేండ్ల శేఖర్ రెడ్డి (40) మతి స్థిమితం లేక ఈనెల నాలుగవ తేదీన ఇంటి నుండి వెళ్లిపోయాడని గురువారం రంగుండ్ల గ్రామ శివారులో పొలాలలో చెట్టుకి ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉండటం చేత డాక్టర్లచే అక్కడనే పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల కోసం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని,మృతుడి తల్లి నాగేండ్ల శాంభమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

డాక్ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామీణ డాక్ సేవకులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ డాక్ సేవకుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా పోస్టల్ సూపరిండెంట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో దేవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు ప్రభుత్వాలు తీసుకొచ్చే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరంతరము పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వ వారిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం డివిజనల్ అధ్యక్షులు వి. సత్తయ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ డాగ్ సేవకుల సమస్యల పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమస్య చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన నిమ్మకు నిరెత్తినట్ల వ్యవహరిస్తుందని ఆరోపించారు .అన్ని రకాల సేవలు తీసుకుంటున్న ప్రభుత్వం వారి యోగక్షేమాల బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. హక్కుల సాధన కోసం పోరాటాలు తీవ్రతరం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాగ్ సేవకుల ఆర్గనైజర్ సెక్రెటరీ బి. రామస్వామి, ఆరేకంటి యాదయ్య, సహయ కార్యదర్శి బి. హరీష్, బి. చందన, ఎస్. వాణి,కే. కవిత, జి. వెంకటయ్య, పి. సత్యం, ఎండి.జానీ, ఏం.శ్రీనివాస్, నాగేశ్వరరావు, అన్వర్ పాష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నర్సమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని దళిత కాలనీకి చెందిన వంటేపాక నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నంద్యాల నరసింహ రెడ్డి, నాయకులు బొంబాయ్ శ్రీను, వంటేపాక కిరణ్, వంగూరి రాంప్రసాద్, వంటేపాక తిరుమలేశ్, ఇరుగు రవి, నల్లగొండ మహేష్,నల్లగొండ రమాకాంత్, లక్ష్మణ్,రవి, వంటేపాక యాదగిరి పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో ఈ నెల 12 న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో సి పి ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులు కుటుంబాలతో సహా పాల్గొని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి టీఎస్ సీపీఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు సిద్దగోని వెంకటరమణ కోరారు. గురువారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సి పి ఎస్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి నాగిళ్ళ రవీందర్, సహ అధ్యక్షులు బి నర్సింహ యాదవ్,రామ్ మోహన్,ప్రదీప్,కళాశాల ప్రిన్సిపాల్ డి పాపి రెడ్డి, ఆచార్యులు ఆకుల మురళి, వెంకటేశం, శ్రీనివాస కుమార్, అవినీధర్ గౌడ్, కళాశాల సిబ్బంది వెంకట నర్సింహారెడ్డి,కే నరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాలువ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు గురువారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తయారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో వార్డు మెంబర్లు గాండల సిద్ధులు, కళ్లెం బాలకృష్ణ, పద్మశాలి సంఘం పెద్దలు ,బల్ల బాలయ్య, పెంట దామోదర్, కుందేన రాజయ్య, పుండరీకం, గౌడ సంఘం కుల పెద్ద ,కళ్లెం యాదగిరి గారు కళ్లెం రామస్వామి, కురువ సంఘం నాయకులు కాకల స్వామి యువత కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ బుడిగ పెంటయ్య గౌడ్ ఇంజన్ నరేష్ పల్లె పాండు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకు స్టోన్ పనులు చేయొద్దు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలో శ్రీ లక్ష్మీనర్సింహ స్టోన్ వర్కర్స్ సమావేశం అధ్యక్షులు బానోత్ శివ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాజస్థాన్,యూపీ,బీహార్ రాష్ట్రాలకు చెందిన వర్కర్స్ అతి తక్కువ ధరకు పనిచేస్తూ స్థానిక కార్మికుల కడుపులో కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ పెంచిన ధరలను ఆగస్ట్ 15వ తేది నుండి అమలులోకి వస్తాయని, దీనికి యజమాన్యాలు పూర్తిగా సహకరించాలని కోరారు. వారం రోజుల నుండి గిట్టు బాటు ధరలు లేక పనులు బంద్ చేసి సమ్మె చేయడం జరిగిందని అన్నారు.గురువారం సీఐటీయూ అనుబంధ సంఘం స్టోన్ వర్కర్స్ సంఘం సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశామన్నారు.ఈ సమావేశంలో ఎండీ బాబు,బానోత్ హిరాలాల్, ఎండీ అన్వర్,ఎండీ మస్తాన్, ఆవుల రాజు,గుగులోతు హీరాలాల్,టి.నారాయణ,సీ హెచ్.యాదగిరి,బి.శ్రీనివాస్, రాజేందర్,భూక్యా సీను,సైదులు,గుగులోతు కిషన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 366వ రోజుకు చేరింది.దీక్షకు చల్లురిచిన్నపోచయ్య, బొమ్మనవీన్, బల్లమహేష్, గంధమల్లవెంకటేశం ఎలగందులశ్రీనివాస్ బల్లనరహరి కటకంనగేష్ కటకంశివ శ్యామలాభాస్కర్, కటకంప్రశాంత్, గోళీకిరణ్, కటకంగణేష్, గణపురం నర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, బల్లబలరాజు, యం.డి.హుసేన్ , లెల్లపటినర్సిరెడ్డి, ఆడెపుశ్రీశైలం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,,మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

చేనేత రంగానికి అధిక నిధులు కేటాయించాలని, వ్యవసాయం తర్వాత రెండవ ప్రధాన రంగమైన చేనేతకు జనాభా ప్రాతిపదికన వాటా ప్రకారం నిధులు కేటాయించాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ డిమాండ్‌చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చేనేత కార్మికులను కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత సంఘాలు ఏర్పాటు చేయడం కోసం ఎంతో కృషి చేశారన్నారు చేనేత కార్మికుల పక్షాన పోరాడి చేనేత కార్మికులు ఐక్యంగా ఉండి సంఘాలు బలోపేతం చేసుకోవాలని ఆనాడు సూచించారు ప్రభుత్వం చేనేత సంఘాలు నిర్వీర్యం చేస్తుందిప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తలచుకుంటే పెద్ద సమస్య కాదని కార్మికుల పక్షాన ప్రభుత్వం కృషి చేయాలని ఎన్నికలలో ఎవరు వచ్చినా వారిని కార్మికుల పక్షాన నిలబడతామని ఆయన అన్నారు కార్యక్రమంలో చేనేత సెల్ అధ్యక్షులు భారత ఆంజనేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులు వెల్లువ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలోని 25 గ్రామపంచాయతీల నుండి నూతనంగా ఇండ్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు ఇస్తుంది ప్రభుత్వం.గృహలక్ష్మి దరఖాస్తులు 25 గ్రామపంచాయతీల నుండి మొత్తం దరఖాస్తులు1752 వచ్చాయి అని నాయబ్ తాసిల్దార్ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు.ఈనెల 20వ తేది నుండి దరఖాస్తుల పరిశీలన ప్రారంభమవుతుందన్నారు.

రోజు కూలి రూ.800 ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

వరి నాట్లు వేసే కూలిదారులకు ఒక్కరికి రోజుకు రూ.800 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని శివలాల్ తండా గ్రామంలో వరి నాట్లు వేసే కూలీలతో ఆయన మాట్లాడారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం వేతన చట్టం అమలు పరచాలని ,పొలాల్లో నాటేస్తున్న సందర్భంగా ప్రమాదవశత్తు మరణించిన వారికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.గృహలక్ష్మి ఇండ్లకు రూ.5.50 లక్షలు ఇవ్వాలని కోరారు.ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని, గవర్నమెంట్ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా చేయాలని కోరారు.గుండ్లగూడెం నుండి పటేల్‌గూడెం, శ్రీనివాసపురం వరకు ఉన్నరోడ్డును గతంలో హైవేరోడ్డును వెడల్పు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, సహకార కార్యదర్శి పున్నమి, లక్ష్మయ్య,కేదావత్ చిలకమ్మ, సుగుణ, లక్ష్మి, లలిత, కమలమ్మ,భవిత, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

సింగన్నగూడెంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి

సింగన్నగూడెం ఇందిరమ్మకాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలో 35వ వార్డుల్లో పార్టీ పట్టణ కమిటీ పర్యటించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కనీసంద్రయినేజీ, సీసీరోడ్లు వేయకపోవడం,ప్రజాఅవసరాలను,మౌలిక సదుపాయాలను తీర్చకపోవడం బాధాకరమన్నారు.తెలంగాణ వచ్చి 9 ఏండ్లవుతున్నా సదుపాయాలు కల్పించకపోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.దానికి నిరసనగా భువనగిరి తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఆగస్టు 14న ధర్నాను చేయాలని ఇందిరమ్మకాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కృష్ణాపైపులైన్ వేసి ఆరేండ్లవుతున్నా నేటికీ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బండెల ఎల్లయ్య, కొలుపుల కృష్ణ,బర్రె అరుణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం మీ గ్రామానికి వర్తించదనడం అన్యాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు గృహలక్ష్మి పథకం వర్తించదని చెప్పడం అన్యాయమని భూనిర్వాసితుల నాయకులు వల్లాస్‌రాజ్ కాళభైరవ అన్నారు.గురువారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మా వ్యవసాయ భూములు ఎకరం ధర రూ.80 లక్షలు వచ్చే భూములను కేవలం రూ.15 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఇండ్ల నష్టపరిహారం విషయంలో అదే విధంగా జరిగిందన్నారు.భూములు, ఇండ్లు, జీవనోపాధి కోల్పోయి,మా భవిష్యత్ మొత్తం కోల్పోతున్నామని, అన్ని విధాలుగా అన్యాయం జరిగిన బీఎన్.తిమ్మాపురం గ్రామానికి ప్రభుత్వ పథకాలన్ని ప్రస్తుతం భవిష్యత్‌లో వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖఅధ్యక్షుడు పిన్నం నారాయణ,సెక్రెటరీ పిన్నంపాండు, గండయ్య వీరస్వామి పాల్గొన్నారు.

తిమ్మాపురం గ్రామ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి,కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.మంత్రి రాయగిరిలో వీఆర్ఏలకు రీ అలాట్మెంట్ ఆర్డర్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరుకాగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులుయాదవ్, ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితులకు పునరావాసం కోసం నూతన గ్రామం హుస్నాబాద్ వద్ద కేటాయించిన ప్లాట్లలో ఇండ్లు కట్టుకోవడానికి 504000 ఇప్పించాలని కోరామన్నారు. గతంలో ప్లాట్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ప్రభుత్వ అధికారులు చెబితే, మీరు కట్టించే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థానంలో మాకు వాటి డబ్బులు రూ.504000 ఇవ్వాలని గ్రామస్తులమంతా ఏకగ్రీవంగా అధికారులకు విన్నవించామన్నారు.ఇందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు డొంకెన ప్రభాకర్‌గౌడ్, వళ్ళందాస్ పరమేష్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

భువనగిరిరూరల్ :విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రెడ్ల పాక గ్రామానికి చెందిన ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలల చైర్మెన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు 10 సీలింగ్ ఫ్యాన్‌లను బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు.వారికోసం ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేసి బాలబాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు.అనంతరం ఫ్యాన్స్ అందజేసిన ప్రదీప్‌రెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గంద్ర, సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక సందీప్, మాజీ సర్పంచ్ మాదా శంకర్‌గౌడ్,లింగరాజుపల్లి సర్పంచ్ బొడ్డుపల్లి ఉమాదేవికృష్ణ, జువ్వగాని సుమన్‌గౌడ్, బందారపు రవిశంకర్ గౌడ్, దంతూరి సాయిగౌడ్ పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేసుకుంటున్న టోల్ యాజమాన్యం

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని అనంతారం బ్రిడ్జి నుంచి టోల్‌గేట్ వరకు గుంతల మాయ రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ వరంగల్ హైవేలో ఉన్నా 162 జాతీయరహదారి గూడూరు టోల్‌గేట్ వద్ద మెయింటనెన్స్‌పేరుతో 2013 నుండి డబ్బులు వసూలు చేస్తు 2038 వరకు మైంటైన్ చేయాల్సిన్న, సర్వీస్ రోడ్ లు పూర్తి చేయక,నాణ్యమైన రోడ్ నిర్మాణం ఏర్పాటు చేయక ఈ మధ్య కురిసిన అకాల వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడితే సంబంధించిన అధికారులు మరమ్మతులపై శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు.రోడ్డు మరమ్మతులు చేయకుండా టోల్‌గేట్ వారు రుసుం వసూలు చేస్తున్నా సంబంధిత నేషనల్‌హైవే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా టోల్ గేట్ యాజమాన్యంతో మాట్లాడి అనంతారం, సింగన్నగూడెం, రామచంద్రాపురం గ్రామాలకు పోవు హైవే వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి చొరవ తీసుకోవాలని, రోడ్డుకు ఇరువైపులా మరమ్మతులు రోడ్డుపై ఒక లేయరు వేయించాలని కోరారు.నేషనల్ హైవే అథార్టీ నిబంధనల ప్రకారం రోజూరోడ్డుపై సిబ్బంది పర్యవేక్షణ చేసి శుభ్రంగా ఉంచాలి,చెట్లను కాపాడాలన్నారు.చౌరస్తాలైన సింగన్నగూడెం,రామకృష్ణాపురం వద్ద భారీ కేడులు ఏర్పాటు చేసి ఎన్నో ప్రాణాలు ఇప్పటికే పోయాయి ఇప్పుడైనా కాపాడాలని అధికారులను కోరారు. భువనగిరి పట్టణ ప్రజల వాహనదారులకు టోల్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో పుట్ట గిరిష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం వాసుదేవరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి మధు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు,,పల్లెపాటి నర్సింహ, తాటికాయల బాలకృష్ణ, మంద బాను,దూడల మధు,బాలనర్సింహగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండలఅధ్యక్షునిగా ఎర్ర శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కాంగ్రెస్ ఎస్సీ విభాగం భువనగిరి మండలఅధ్యక్షునిగా మండలపరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఎర్ర శ్రీరాములును నియమిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా కమిటీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ గురువారం నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు.తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతంకు జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్‌కు, సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్‌కు, ఎర్ర శ్రీరాములుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, మండల నాయకులు చుక్కాస్వామి,పల్లెపాటి మాతయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి మధు, పల్లెపాటి నర్సింగ్, తాటికాయల బాలకృష్ణ, మంద భాను పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్యదర్శిగా ఎర్ర గౌతంకుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పీపుల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర గౌతంకుమార్‌ను యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శిగా నియోజకవర్గ అధ్యక్షులు మహంకాళి రాజేష్ ఖన్నా నియమించారు.నియమకపత్రాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి గౌస్‌ఖాన్,యువజన నాయకులు తాళ్ల రమేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ కవితబాలరాజుగౌడ్ వాటర్‌క్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగళగిరి రవిచందర్, గ్రామశాఖ అధ్యక్షులు గుర్రం బాలస్వామి, వార్డు సభ్యులు నమిలె కవిత వెంకటేష్, జోగు శంకర్, ఉపేందర్, సుల్తాన్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు గౌరవవేతనం ఫిక్స్ చేయాలని నిరసన

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఆశాలకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ఫిక్స్ వేతనంగా చేయాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో డాక్టర్ మల్లికార్జునరావు కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.యాదాద్రి జిల్లా గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) బీఆర్‌టీయూ అనుబంధంగా కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, బీఆర్టియు జిల్లా అధ్యక్షులు డిల్లీ మాధవరెడ్డి,అధ్యక్షురాలు భవాని, ప్రధాన కార్యదర్శి వాణి, ఉపాధ్యక్షురాలు పద్మశ్రీ, కోశాధికారి లీలా,పీహెచ్‌సీ నాయకులు,జిల్లాలోని ఆశాలు పాల్గొన్నారు.

యాదవులకు అత్యధికంగా సీట్లు కేటాయించాలి



నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న జనాభా శాతం యాదవులే అని యాదవులు రాజకీయంగా చైతన్య కావాల్సిన అవసరం ఉందని శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అయినబోయిన ఉపేందర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న యాదవులను ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు మోసం చేస్తూనే వస్తున్నాయని ఇకనైనా రాజకీయాల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు కేటాయించి యాదవులకు సముచిత న్యాయం చేయాల్సిన అవసరం అన్ని రాజకీయ పార్టీలకు ఉంది అని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేశం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు కుకుట్ల ఈశ్వర్‌యాదవ్ లకు యాదవ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వం నుంచి మంజూరైన గొర్రెలను గురువారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలో నాగం వారి గూడెం చెందిన ఏడు యాదవ కుటుంబాలకు సర్పంచ్ సుర్వి యాదయ్యగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదబడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్, సర్వేల్ ఎంపీటీసీ నర్రి పావని నరసింహ, టీఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు నలుప్పరాజు, రమేష్,యాదవ సంఘం నాయకుడు జనిగల యాదయ్య బీఆర్ఎస్ నాయకులు సుర్వి లింగస్వామి ఏర్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి ఆధ్వర్యంలో గురువారం 20 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాలగోని కళ్యాణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ గొరిగెనర్సింహ,నాయకులు బందెల రాములు, బత్తుల వెంకన్న, ఎండి ఇనాయత్ బేగ్, రామిణి రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, బాలగోని శివ, ఎండి నాజర్, ఆముద లక్ష్మణ్, ఎండి అస్లాం బెగ్, జాల అమరేందర్ రెడ్డి, శివరాత్రి కుమార్, కల్లూరి నరేష్, బాసాని రాజు, చెరుకు ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని వంటపాక నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారం నిమిత్తం రూ 5000 ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట నాయకులు వంటిపాక ప్రసాద్ , వంటిపాక సతీష్ , నల్గొండ మహేష్ , దైద సురేష్ , కందికంటి భాస్కర్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

గృహలక్ష్మికి క్యూ కట్టిన లబ్దిదారులు

- మీసేవ, తహసీల్దార్ కార్యాలయంలో రద్దీ
- పైరవీలు చేసుకుంటున్న లబ్దిదారులు
- ఒక్క గంటలోనే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు

నవతెలంగాణ-పెద్దవూర

సొంత ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం ఆశావాహులు మీ సేవా కేంద్రాలలో క్యూ కట్టారు. గృహలక్ష్మిలో దరఖాస్తు చేసుకునేందుకు కేవలం గురువారం ఒక్క రోజు గడువు మాత్రమే ఉండడంతో సంబంధిత ధ్రువపత్రాలు లేని ఆశావాహులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోపక్క ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం పొందేందుకై మీసేవ కేంద్రాలకు దరఖాస్తు చేసుకునేందుకు తరలి వస్తున్నారు. మండలంలోని మీసేవ కేంద్రాలు ఆశావాహులు దరఖాస్తుదారులతో నిండిపోయింది. గృహ లక్ష్మీ పథకంలో దరఖాస్తు సమర్పించినందుకు కేవలం ఐదు రోజుల వ్యవధి మాత్రమే ఇవ్వడం గురువారంతో గడువు ముగియ నుండడంతో లబ్దిదారులు లబో, దిబో మంటున్నారు. సర్టిఫికెట్లు ఎప్పుడు వచ్చేది తెలవకపోవడంతో పథకంలో లబ్ది పొందుతామో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్యం బెండర్లకు గడువు పెంచి గృహ లక్ష్మికి మాత్రం తక్కువ రోజులు గడువు ఇచ్చారనే ప్రజల్లో చర్చి జరుగుతుంది. ఇదంతా ఎన్నికల స్టంట్ అని అందుకే ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టాలని సూస్తుందని చర్చించుకుంటున్నారు. గ్రామాలలో సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలు గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకుంటున్నారు. గ్రామ నుండి దరఖాస్తులు అధిక సంఖ్యలోని వస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి కేవలం 300 గృహలను మాత్రమే మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇల్లు ఎవరికి మంజూరు అవుతాయోనని దరఖాస్తుదారులు ప్రజాప్రతినిధుల చుట్టూ పైరవీలు చేస్తున్నారు. అధికారుల ఎపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ లబ్దిదారుల ఎపికలు ఎమ్మెల్యేలు ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉంది. దరఖాస్తు గడువును పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

డబుల్ బెడ్రూం ఇంటికి డబ్బులు డిమాండ్...?

- సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న ఆడియో
- పైసలు ఇవ్వలేక అనేకమంది వద్దనుకున్న వైనం

నవతెలంగాణ-కోదాదరూరల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని అధికార పార్టీ నాయకులు కొంతమంది డబ్బులు డిమాండ్ చేస్తూ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో ఆడియో చెక్కర్లు కొడుతుంది. పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎంతో ఆశగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎదురు చూశారు. కానీ అధికారం పార్టీ నాయకులు వసూళ్ల పర్వం వలన వారి ఆశలు అడిఆశలు అయినాయి. పట్టణంలోని బాలాజీ నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులైన మహిళతో జరిగిన సంభాషణ కోదాడలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తానే డ్రాలో ప్రత్యేకంగా ఇల్లు వచ్చే విధంగా స్పెషల్ గా తీయించానని దానికి డబ్బులు ఇవ్వాలని ఫోన్లో డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే లిస్టులో పేరు ఉండదని సదరు మహిళతో కౌన్సిలర్ బెదిరించడంతో పాటు డబ్బులు ఇవ్వకపోతే గతంలో ఖాళీ ప్రామిసరీ నోటు మీద సంతకం చేసి ఇచ్చారని దానిపై అప్పు రాసుకుంటానని చెప్పడం గమనించదగ్గ విషయం. ఫోన్ సంభాషణ పట్నంలో పలు వాట్సాప్ గ్రూపులలో వైరల్ కావడంతో అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నారు. దీనిపై పోలీసులు కూడా విచారణ చేపట్టినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. లిస్టులో పేరు ఉండి డ్రాలో పేరు రాకపోయినా వారి వద్దకు వెళ్లి అధికార పార్టీ నాయకులు బేరసారాలు ఆడారని పలువురు తెలుపుతున్నారు. డ్రా ముగిసిన తర్వాత అనేక రోజులు లిస్ట్ బయటకు పెట్టకపోవడం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని తెలుస్తుందని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా గాని పేదల వద్ద డబ్బులు వసూలు చేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం హేయమైన చర్య అని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం భువనగిరిలోని సాయిబాబా గుడి లో పూజా కార్యక్రమం అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం, అన్నాదానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ ,మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీకిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్ , జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్‌నాయక్, దొడ్డికాడి భగత్, నాయకులు ఇట్టబోయినగోపాల్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, సురపల్లి రమేష్, కుశంగల రాజుగారు, గంటపాక జంగయ్య, తుమ్మల పాండు, నాయినిపూర్ణ , అంకర్ల మురళి గారు,మహిళా నాయకులు సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, పావని , వనజ,నాయకులు వెల్దుర్తి రఘునందన్, తాడూరుభిక్షపతి, కాలేరు లక్ష్మణ్ , ఇస్మాయిల్, సుభాష్,నాగు,నితీష్,సూరజ్,ఇంద్రశ్రీను, పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలేసే కార్యక్రమాన్ని సర్పంచ్ చిన్నంపాండు, ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్ శంకర్‌రెడ్డి, పశు వైద్య సహాయసంచాలకులు భూషబోయిన నర్సింహాయాదవ్, గోపాల మిత్రలు వెంకటేష్,బాలరాజు, కృష్ణ, రైతులుఅంకుల్,ఐలయ్య,ఐరిటపు యాదయ్య, స్వామి,నరసింహ, సిద్ధులు, చిన్నభూములు, భాస్కర్, జగదీష్ పాల్గొన్నారు.

కాల్వపల్లిలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బీర్ల

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య బీర్ల ఐలయ్య గురువారం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయడమే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని కరోనా సమయంలో ప్రతి గడపకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరికి ఏక్కడ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సేల్ రాష్ట్ర నాయకులు బుడిగె పెంటయ్య, రాష్ట్ర సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, జిల్లా నాయకులు సిలివేరు బాలరాజు, ఎస్సీ సెల్ భూపతి యాదగిరి, మాజీ మార్కెట్ డైరెక్టర్ విట్టల్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు బొంత సుధాకర్, మహిళా అధ్యక్షురాలు అంబా భాయ్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, రామ్ రెడ్డి, తిరుపతి, యూత్ జిల్లా నాయకులు ఇంజా నరేష్,నాయకులు రవీందర్‌నాయక్, రంగాళ్ల అమరేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందించిన స్నేహితులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన సాదుల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుమారుడైన సాదుల మత్స్యగిరికి అతని స్నేహితులు రూ.22వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి,సింగిల్ విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, బుంగపట్ల సుధాకర్, యార శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, పల్లెర్ల రామచంద్రం, రేగు మహేష్, అబ్దుల్ రహీం, ఆదే సైదులు, ఇతాప శ్రీనివాస్, మల్ల కృష్ణ, మల్ల బాలనర్సింహ, ఈతాప నరేష్, మల్ల మధు, దొంతరబోయిన నరేష్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వాహనాలను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన పీఎం స్వనిధి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్రచార వాహనాలను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఎస్బిఐ డిజిఎం ప్రశాంత్ కుమార్ బారియర్‌తో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో ఎస్బిఐ ఏర్పాటు చేసిన మూడు ప్రచార వాహనాల ద్వారా పిఎం స్వనిధి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకం ద్వారా వీధి విక్రయదారులకు అందచేయనున్న చేయూత, రుణ పంపిణీ పై విస్తృత ప్రచారం గావించి అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు. వీధి విక్రదారుల నమోదు కొరకు తమ పూర్తి వివరాలు, 2 పాస్పోర్టు సైజ్ ఫోటోలు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు ప్రతులతో సంబంధిత మున్సిపల్ మెప్మా విభాగంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అర్.ఎం.అలీ ముద్దీన్, ఎల్డీఎం.శ్రామిక్, చీఫ్ మేనేజర్ లు సుధాకర్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

పెద్ద కాపర్తిలో..

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పదిహేను లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు, మూడు కోట్ల 23 లక్షల తో రామన్నపేట నుండి యిప్పర్తి వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ సుంకర ధనమ్మ యాదగిరిగౌడ్, గ్రామ సర్పంచ్‌లు మర్రి జలంధర్‌రెడ్డి, ఆరూరి లాలమ్మ స్వామి, చిట్యాల మార్కెట్ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, సింగల్ విండో చైర్మన్ భిక్షం, నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, యాకరి నరేందర్, వార్డు సభ్యులు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.